# నగర అభివృద్ధికి ప్రణాళికలు రచించండి


16లో...

**మంత్రి కొండా సురేఖ**

**ఉన్నతాధికారులతో నగరాభివృద్ధి సమీక్ష**

*ప్రభాతవార్త, వరంగల్ :* నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులు ఆదే శించారు. శని వారం పట్టణంలో వరంగల్ కలెక్టర్ పి.ప్రవీణ్య, మునిసిపల్ కమిషనర్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 7, జనవరి 2024 | 16 పేజీలు


## పనులు ఆలస్యం చేస్తే మీదే...

# బాధ్యత

వివరాలు 2లో..

**అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయండి**

**రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



- ఇప్పటికే భక్తుల రద్దీ పెరగడంతో తలెత్తిన ఇబ్బందులు
- 1,2 శాఖలు తప్ప మిగతా శాఖలు టెండర్‌లే వేయలేదు
- దేవాదాయ పనులు సర్వేలతో సరిపెట్టడం సరికాదు
- ఫిబ్రవరి మొదటి వారంలో ఐటిడిఏ వద్ద జాతరపై సమీక్ష నిర్వహణ ఉంటుంది
- జాతీయ పండుగ విషయమై రాష్ట్రపతిని ఒప్పించాం

*మేడారం, ప్రభాతవార్త ::* ఫిబ్రవరి నెలలో ప్రారంభం అయ్యే మహాజాతరకు తరలివచ్చే భక్తుల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు ఆలస్యం చేస్తే మీదే బాధ్యత అని రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం మేడారాన్ని సందర్శించి దేవతలకు మొక్కులు సమర్పించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు కొత్త ఎస్పీ అంబరేష్, మంత్రి సీతక్కకు ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజులను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. అనంతరం వీఐపీ అధికారులకు, మంత్రికి పూజారులు, శాలువాలు కప్పి సన్మానం చేసి దేవత ప్రసాదం అందించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ .. 1,2 శాఖలు తప్ప మిగతా శాఖలు ఏమీ కూడా టెండర్ వేయడం లేదేంటని ప్రశ్నించారు. అంతేకాకుండా దేవాదాయ శాఖ, డిప్యూటీ కమీషనర్ రామేశ్వరరావు ఆధ్వర్యంలో ఆ శాఖ అధి కారులు గద్దెల చుట్ట సాలహారాన్ని మరమ్మత్తులు చేపట్టే పనులను పరిశీలిస్తున్నారు. ఈ విషయం చూసిన మంత్రి అధికారుల వద్దకు వెళ్ళి పనులు ఏ విధంగా చేపడుతున్నారని ప్రశ్నించారు. మ్యాప్ ద్వారా పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు. అంతేకాకుండా జాతర సమీపిస్తున్న పృటికి ఇంకా మీరు సర్వేలు చేయడం ఏమిటని, ఏ మాత్రం బాలేదన్నారు. ఈ విషయం అంతా జిల్లా కలెక్టర్ చూస్తారని అనడంతో దేవాదాయ శాఖ అధికారులు టెండర్‌లు పూర్తి చేసి పనులు చేపట్టమని, రెండు, మూడు దఫాలుగా ఆదేశాలు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అయినప్పటికి కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఈ చెవిన విని ఆ చెవితో వదులుతున్నారని, ఈ నిర్లక్ష్య వ్యవహారమే తెలుస్తుందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం

## చతికిల పడ్డ చపాటా...

# మిర్చి ధర



2 పేజీలో

*నర్సంపేట, ప్రభాతవార్త* దేశం లోనే చపాట(దొడ్డు మిర్చి)ని పండించటంలో నర్సంపేట డివిజన్ ప్రఖ్యాతి చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఈ ప్రాంతంలో రైతులు సుమారు 2లక్షల 50వేల ఎకరాలలో అన్ని రకాల పంటలు

- మార్కెట్ వైపు కన్నెత్తి చూడని వ్యాపారస్తులు
- ప్రశ్నార్థకంగా మారనున్న పంట ఉత్పత్తులు
- భారీగా నష్టపోనున్న దొడ్డు మిర్చి రైతులు

## 'పోటెత్తిన...

# దరఖాస్తులు

16 పేజీలో



- ముగిసిన ప్రజాపాలన సభలు
- చివరిరోజు జనంతో కిటకిటలాడిన ప్రాంగణాలు
- మొత్తం దరఖాస్తులు 2,86,820

*ప్రభాతవార్త, వరంగల్ :* రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాపాల గ్రామ, వార్డు సభలకు దరఖాస్తుదారుల పోటెత్తారు. చివరి రోజు శని వారం కావడంతో ఎక్కడ చూసిని కిక్కిరిసిన జనంతో కని పించింది. ఆరు గ్యారంటీ పథకాల కోసం అధికారులు ప్రజల నుంచి దర ఖాస్తులను స్వీక రించారు. కాగా, మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు నగరాజు, దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులు పలు గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేసి దర ఖాస్తులను పరిశీ లించారు. గత నెల 28న ప్రారంభమైన ఈ కార్య క్రమంలో శని వారంతో

## దరఖాస్తుల డాటా ఎంట్రీని పరిశీలించిన

# కలెక్టర్


16లో..

*జనగామ రూరల్, ప్రభాతవార్త :* జనగామ జిల్లాకేంద్రంలో ప్రజాపాలన ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల డేటాను క్రీస్తుజ్యోతి కళాశాలలో కంప్యూటరీకరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జనగామ రూరల్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ శుక్రవారం సందర్శించి

# పనులు ఆలస్యం చేస్తే మీదే బాధ్యత..!

### మొదటి పేజి తరువాయి

చేశారు. ఇప్పటికైనా తొందరగా టెండర్లు చేపట్టి గద్దెల చుట్టూ ప్రాంతం అంతా పనులు చేపట్టాలని అన్నారు. జనవరి నెల సగం దాటిపోతున్నప్పటికి ఇంకా పనులు ఎప్పుడు చేస్తారని మండిపడ్డారు. రెండు, మూడు శాఖలే తప్ప మిగతా శాఖలు ఏవీ చురుకుదనం లేవన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, దేవాదాయ శాఖలకు కొన్ని పనులు మాత్రమే చేపట్టడం చూస్తున్నట్లు తెలిపారు.

**-జాతీయ పండుగ విషయమై రాష్ట్రపతి దృష్టికి తెచ్చాం**

మేడారం అభివృద్ధిలో వెనుకపడినందున జాతీయ పండుగగా గుర్తించాలని పలు దఫాలుగా రెండు, మూడు జాతరల నుండి కేంద్ర





ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు తెచ్చినప్పటికి పట్టీపట్టనట్లు వ్యవ హరిస్తు న్నారని అన్నారు. రెండు రోజుల క్రితం రాష్ట్రపతి హైద్రా బాద్‌ను సందర్శించారు. ఈ క్రమంలో మేడారం జాతీయ పండుగగా గుర్తించాలని, రాష్ట్ర పతిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. త్వరలోనే ఈ విషయాన్ని ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకుని వెళ్ళి మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపేందుకు తన వంతు కృషి చేస్తాననిరాష్ట్రపతి అన్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. ఆసియా ఖండంలోనే ఆదివాసీ జాతరగా పేరుపొందిందని, ఆదివాసీ సంప్రదా యాలకు, సంస్కృతికి అద్దం పట్టే విధంగా జాతర నిర్వహిస్తున్నారని జాతీయ పండుగగా గుర్తిస్తే మరిన్ని అభివృద్ధి నిధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తప్ప కుండా ఈ మధ్యలోనే జాతీయ పండుగ విషయమై ఏదైనా ఒక తీపి కబురు వస్తుందని ఆశిస్తున్నట్లు సీతక్క తెలి పారు. అంతేకాకుండా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క ఈ విషయంపై నరేంద్రమోడీ దృష్టికి తీసుకుని వెళ్ళి చర్చించినట్లు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఐటిడిఏ వద్ద జాతరపై సమీక్ష నిర్వ హిస్తామని సీఎం రేవంత్‌రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆహ్వానించి అభివృద్ధి విషయమై చర్చించనున్నట్లు తెలిపారు.



అటు మేడారంజాతర గురించి అటు ఐటిడిఏ అభివృద్ధి కోసం నిధులు ఎక్కువ కేటాయించమని కోరుతా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత రావు, జిల్లా ఎస్పీ అంబరేష్, ఓఎస్డీ అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# చతికిల పడ్డ చపాటా మిర్చి ధర

### మొదటి పేజి తరువాయి

పంటలు పండిస్తుంటారు. మిర్చి పంటకు పేరుగాంచిన నర్సంపేట డివిజన్‌లో చపాట రకం మిర్చికి ప్రత్యేకరమైన పేరు ఉంది. కాగా గత సంవత్సరం క్వింటా దొడ్డు మిర్చి రికార్డు స్థాయిలో రూపాయలు లక్షా30వేలు పలుకగా ఈ సంవత్సరం దొడ్డు మిర్చి ధర మొత్తానికే పడిపోయింది. క్వింటాకు పది నుంచి 15వేలు మాత్రమే ధర పలకడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎర్ర బంగారం తమ ఇంట సిరులు కురిపిస్తుందనే ఆశతో నర్సంపేట డివిజన్ రైతులు వరి, పత్తి, వేరుశనగ పలు రకాల మిర్చి పంటలతో పాటు చపాట రకం మిర్చిని కూడా సాగు చేశారు. ఈ రకం మిర్చికి చైనా రష్య లాంటి పెద్ద పెద్ద దేశాలలో డిమాండ్ ఉండటం వల్ల పంటలు పండిస్తే అధిక లాభాలు గడించవచ్చనే ఆశతో ప్రతి సంవత్సరం రైతులు దొడ్డు మిర్చిని సాగుచేస్తుంటారు. మిర్చి పంటలో ప్రధానంగా సన్నరకం, చపాట దొడ్డురకంలు ఉంటాయి. అన్ని రకాల మిర్చి పంటను డివిజన్‌లో సుమారు 22వేల ఎకరాలలో పంట సాగు చేశారు. ఐతే అన్ని రకాల పంటల కంటే మిర్చి పంట సాగు ఎంతో కష్టంగా భారంగా ఉంటుంది. ఎకరాకు రూపాయలు 50వేలకు పైన్నే అవుతుంది. విత్తనాలు కొనుగోలు చేసి కొంత మంది ప్లాంటేషన్‌కు ఇస్తే మరికొంత మంది తమ బావుల వద్ద నారు పోస్తూ ఉంటారు. విత్తన శుద్ధి మొదలుకొని మొక్కలు నాటి పంటను రక్షించే క్రమంలో ప్రతి రోజు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటారు. అనునిత్యం పంటను పరీక్షిస్తూ రకరకాల ఎరువులు పురుగుమందులను వాడుతుంటారు. అటు ప్రకృతి వైపరిత్యాలను ఇటు చీడపీడలు, వైరస్ తెగుళ్ల నుంచి పంటను రక్షిస్తూ ఎన్నో ఇబ్బందులకు గురవుతుంటారు. ఇన్ని కష్టాలు పడ్డప్పటికి ఒక్కోసారి పంట చేతికందే క్రమంలో వడగండ్ల వర్షాలు, ఈదురు గాలులతో పంట నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. దొడ్డు మిర్చి ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్లు పండి



స్తుంటారు. ఆశించిన మేర ధర ఉంటే రైతులకు లాభాలు వస్తుంటాయి. గతంలో ఎన్నడు లేని విధంగా పోయిన సంవత్సరం దోడ్డు మిర్చి క్వింటాకు రూ.లక్ష పైన పలకడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే ధర ఈ సంవత్సరం కూడా ఉంటుందనే భావనతో డివిజన్‌లోని నర్సంపేట మండలం ఖమ్మపల్లి, దాసరపల్లి, చంద్రయ్యపల్లి, బాంజిపేట, మా దన్నపేట, దుగ్గొండి మండలం, తిమ్మంపేట, మహ్మ దాపురం, మద్రిపల్లి, నాచినపల్లి, తొగర్రాయిలతో పాటు ఇతర మండలాల్లో కూడా పంటను సాగు చేశారు. ఈ పంటను రైతులు అహ్మదాబాద్, మహారాష్ట్ర, డిల్లీ లాంటి రాష్ట్రాలలోని గుజరాత్, నాగపూర్, గోంద్యానా లాంటి రాష్ట్రాలకు తరలిస్తుంటారు. అదేవిధంగా బొంబాయికి చెందిన వ్యాపారస్తులు వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్‌కు వచ్చి ఖరీదు చేస్తుంటారు. కాగా. ఈ సంవత్సరం ఇప్పటి వరకు దొడ్డు మిర్చి కొనుగోలు చేసే వ్యాపారస్తులు కొనరాకపోవడంతో రైతులు తమ అవసరాల నిమిత్తం దొడ్డును మార్కెట్‌కు తరలిస్తే స్థానిక వ్యాపారస్తులు క్వింటాల్‌కు రూపాయలు 15వేలు మాత్రమే రేటు పెడుతున్నారు. దీంతో గత సంవత్సరం నిల్వలతో పాటు ఈ సంవత్సరం వచ్చే దిగుమతుల పరిస్థితి ప్రశ్నార్ధకంగానే మారిపోయింది.

**-ఎన్నికల హామీగానే మిగిలిన మిర్చి పరిశోధన కేంద్రం....**

రాష్ట్రంలోనే మిర్చి పంట సాగులో నర్సంపేటకు ప్రత్యేకమైన పేరు ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక నర్సంపేట డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో మిర్చి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తామని 2014 ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చింది. కాని ఈ పరిశోదన కేంద్రం ఏర్పాటు ఎన్నికల హామీగానే మిగిలిపోయింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో ఆ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎలాగైనా మిర్చి పరిశోధన కేంద్రం మంజూరి చేస్తాడని హామి ఇచ్చారు. 2018 ఎన్నికలలో సైతం మిర్చి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఇందుకోసం ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలో వంద ఎకరాల స్థలాన్ని సైతం పరిశీలించామని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మిర్చి పరిశోధన కేంద్రం కేవలం ఎన్నికల హామీగానే మిగిలిపోయింది. ఒకవేళ పరిశోదన కేంద్రం ఏర్పడి ఉంటే ఈ ప్రాంతంలో పండించే మిర్చి పంటకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని పంట ఉత్పత్తులనన్నింటిని పరిశోధన కేంద్రం ద్వారా కొనుగోలు చేసేవారని రైతులు వాపోతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా ఇక్కడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన దొంతి మాధవరెడ్డి గెలుపొందారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మాధవరెడ్డి మిర్చి పరిశోధన కేంద్రం ఏర్పాటుపై ఆలోచన చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.



## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క


*ములుగు ప్రభాతవార్త, జనవరి 6:*



మేడారం సమ్మక్క సారలమ్మల సన్నిధిలో రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా వార్త దినపత్రిక 2024వ సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలికి తీస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న వార్త దినపత్రిక కథనాలు ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ కీలక పాత్ర పోషిస్తున్నాయని సీతక్క అన్నారు. పత్రికా రంగంలో ప్రతి నిత్యం నూతన వార్తలను ఎప్పటికప్పుడు పాఠకులకు అందిస్తూ నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు వార్త దినపత్రిక చేరవైందన్నారు. ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్న వార్త దినపత్రికకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ, మురళీధర్‌రావు దంపతులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మకొండ రాంనగర్‌లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో కొండా దంపతుల వీరాభిమాని లక్ష్మి వైష్ణవి 1గ్రామ్ గోల్డ్ ఇమిటేషన్ జ్యూవెలర్స్ వారి 2024 సంవత్సరం కొత్త క్యాలెండర్‌ను కొండా సురేఖ, మురళీధర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి వైష్ణవి 1 గ్రామ్ గోల్డ్ అధినేత కొడెం శివకృష్ణ, గోపాల నవీన్ రాజు, కత్తెరసాల శ్రీధర్, రంజిత్ కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం ఎస్టీయు నాయకులు బైరం హరి కిరణ్,మచ్చ శంకర్,రవీంధర్ తదితరులతో కలిసి క్యాలెండర్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు.స్థానికత ఆధారంగా ఏర్పడిన తెలంగాణలో స్థానికత కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలు పరిష్క రించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ భోధకులను పూర్తిస్థాయిలో భర్తీచేస్తే విద్య అందుతుంది. తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ,ఉద్యోగులు కీలకపాత్ర ఉపయోగించారు.నిరుపేద వర్గాలకు గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలకు పంపాల్సి వస్తోందన్నారు.బోధన సిబ్బంది నియమించి,ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.మెగా డీ ఎస్సీ నిర్వహించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు.బోధనలో ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయంగా విద్యా వాలంటీర్లు వ్యవస్థను కొనసాగించాల్సిన అవసరం ఉంది.పదోన్నతి నిరంతర ప్రక్రియ.ఎంఈఓలు డీఈ ఓలు లేక విద్య వ్యవస్థ అదనపు బాధ్యతలతో కొనసాగుతోంది.కేరళలో ఉద్యోగుల విరమణ సమయానికి ఉద్యోగాలు భర్తీ చేస్తోంది.ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయడం నా బాధ్యత అని అన్నారు.317 జీఓపై శాసనమండలిలో చర్చకు లేవనెత్తినట్లు గుర్తుచేశారు.ఉమ్మడి జిల్లా ఒక జోన్‌గా గుర్తించాలని సూచించానని అన్నారు.ఉద్యోగులకు ఓపిఎస్ విధానం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.పదోన్నతి ఖాళీలు భర్తీకి పూర్తి బాధ్యత వహిస్తానన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరణ



నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త
పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయశాఖ నల్లబెల్లి మండలం ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ విజయ్‌కుమార్ చేతుల మీదుగా 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి సమాజంలోని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అనంతరం ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆ సంఘం మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి కూస రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పోలోజు బిక్షపతి, గౌని చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, లాద్య, శ్రీనివాస్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



దుగ్గొండి, జనవరి 6, ప్రభాతవార్త
మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం పిఆర్‌టియు ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు వరుపాటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. ఉపాధ్యాయుల సంఘాన్ని భలోపేతం చేసేవిధంగా శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వలుగుల రవికిరణ్, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ఎం.ఎ.అజీజ్, నరహరి తిరుపతిరెడ్డి, సుశీల, సంధ్యారాణి, రజిని, అరుణ, కనుకయ్య, శ్రీనివాస్, సతీష్, కుమారస్వామి, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజాపాలన కార్యమ్రం...

### -మండల వ్యాప్తంగా 9107దరఖాస్తుల స్వీకరణ




మల్హర్‌రావు, జనవరి 6, ప్రభాతవార్త
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలు కోసం లబ్దిదారుల నుండి నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన గడువు శనివారం ముగియడంతో మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీల నుండి మొత్తం 9107దరఖాస్తులను స్వీకరించగా అత్యధికంగా మండలకేంద్రమైన తాడిచర్లలో 2629దరఖాస్తులు అత్యల్పంగా దుబ్బపేట గ్రామ పంచాయతీలో 77దరఖాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు మండల స్పెషల్ ఆఫీసర్ అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వికాసిత్ భారత్ సంకల్పయాత్ర

కేసముద్రంరూరల్, జనవరి6, ప్రభాతవార్త
వికాసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా శనివారం మండలంలోని సప్పిడిగుట్టతండ, తారాసింగ్‌తండాలలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత అధికారుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. దానిలో భాగంగా పిఎం జన్‌ధన్‌యోజన, పిఎం సురక్ష భీమా యోజన, పిఎం జీవనజ్యోతిభీమాయోజన, అటల్‌పెన్షన్ యోజన, అయుష్మాన్‌భారత్, పిఎం జన్‌ఆరోగ్యయోజన, పిఎం భారతీయ జన ఔషధ పరియోజన, పిఎం ముద్రయోజన, సుకన్య సమృద్ధియోజన, పిఎం కిసాన్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ముగిసిన ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ

### మండల వ్యాప్తంగా 25599 ధరఖాస్తులు

గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త
ప్రజాపాలన కార్యక్రమం మండలంలో శనివారం నాటితో ముగిసింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఐదు గ్యారంటీ పథకాలకు సంబంధించిన ధరఖాస్తులు, కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా ముగిసింది. మండలంలోని 39 గ్రామపంచాయతీలలో గత నెల 28 నుండి ఈ నెల 5 వరకు నిర్వహించిన గ్రామసభల ద్వారా గ్యారంటీ పథకాల ద్వారా లబ్ది కొరకు 11535 ధరఖాస్తులు అందగా గ్రామసభల తర్వాత ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీలలో పథకాల కొరకు 7275 ధరఖాస్తులు అందాయని ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం వరకు కొనసాగించగా గూడూరు మండలంలో శుక్రవారం నాటికే గ్రామసభలు ముగిసినప్పటికీ శనివారం కూడా అన్ని గ్రామపంచాయతీల్లో ధరఖాస్తులు స్వీకరించారు. ఇదిలా ఉండగా గ్యారంటీ పథకాల కొరకు కాకుండా కొత్త రేషన్ కార్డుల మంజూరికి, అదే విధంగా ఇతర సమస్యల పరిష్కారానికి మొత్తం 6789 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడిఓ తెలిపారు. ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణలో మండలంలో అత్యధికంగా గూడూరు గ్రామపంచాయతి పరిధిలో 2626 ధరఖాస్తులు అందగా గుండెంగ గ్రామపంచాయతి పరిధిలో 1359 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు ప్రజాపాలన

-జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి

మాద్గులపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:
ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం అభయహస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తుల కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రజాపాలన ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మాద్గులపల్లి తహశీల్దార్ జమీ రుద్దీన్‌లు అన్నారు. శనివారం మండలంలోని దాచారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ఎపిఎం నిజామోద్దీన్, ఆర్ఐలు అక్తర్‌ఆలీ, రేణుక, ఏఈఓ లాణ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సర్వాపురం 4వ వార్డులో శ్రీరాముల వారి అక్షింతల వితరణ కార్యక్రమం



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త
అయోధ్యలో శ్రీరామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా శ్రీరాముల వారి అక్షింతలు ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో శ్రీరామమందిర ట్రస్ట్ వారిచే నర్సంపేట నియోజకవర్గం సర్వాపురం 4వ వార్డులో నిర్వహిస్తున్న అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీరాముల వారి పవిత్ర అక్షింతలను ఇంటింటికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు, పాల్గొని విజయవంతం చేశారు.

## ఎంపి సీతక్కను కలిసిన ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కను ములుగు క్యాంపు కార్యాలయంలో ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క బిక్షపతి, రాష్ట్ర నాయకులు జమ్మాల నారాజు, యూత్ నాయకులు, రంజిత్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమం



నర్సంపేట, జనవరి 6, ప్రభాతవార్త
పట్టణంలోని 23వ వార్డు అంగన్‌వాడి సెంటర్ నందు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి 23వ వార్డు ఇంచార్జి మాదాసి రవిల ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎం.అశోక్, శ్రీధర్, ఏఈ ఎలక్ట్రిసిటీ లింగయయ, ఎన్‌పిడీసిఎల్ మౌనిక, 23వ వార్డు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొని చివరి రోజు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యం పెంపొందించాలి



దుగ్గొండి, జనవరి 6, ప్రభాతవార్త
విద్యార్థుల సామర్థ్యం పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు ఎలుగొండ రామ స్వామి అన్నారు. మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణితంపై ఉపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు సులభతరంగా గణితం బోధించి విద్యార్థులకు మెలుకువలను పాటించే విధంగా చేయాలన్నారు. లెక్కలతో ఏ పనినైనా సాధించ వచ్చన్నారు. గణితం అంటే భయము వద్దన్నారు. అనంతరం ఉపాధ్యా యులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ అజీజ్, నరహరి తిరుపతిరెడ్డి, నాగేశ్వరచారి, కుమారస్వామి, కనుకయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీకృష్ణను ప్రకటించాలి

**-ఉత్తర తెలంగాణ మాల జేఏసీ**

**కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్**

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**

పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ప్రకటించాలని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం కాటారం మండలకేంద్రంలో పీక కిరణ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థిగా యువనేత గడ్డం వంశీకృష్ణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బడుగుబలహీన వర్గాల కొరకు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో విశాఖ ట్రస్టు నుండి అనేక మైనటువంటి సేవా కార్యక్రమాలు, అలాగే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడమేగాకుండా గవర్నమెంట్ స్కూల్‌లలో ఫర్నీచర్, పేదప్రజలకు తాగునీరు కొరకు బోర్లు వేయించుట తన ఇండస్ట్రీలో ఉద్యోగాలు ఇలా అనేకమైనటువంటి సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉన్నటువంటి వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తే ఈప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరూ కలిసి భారీ మెజార్టీతోటి గెలిపించుకుంటారని తెలిపారు. అలాగే త్వరలోనే వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, కరీంనగర్ జిల్లాల ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, అలాగే ఇండియా కూటమి సిపిఐ, తెలంగాణ జన సమితి, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను కలవనున్నామని పీక కిరణ్ తెలిపారు. ఈసమావేశంలో ఉత్తర తెలంగాణ మాల జేఏసీ నాయకులు వావిళ్ల రమేష్, బోడ బాపు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీని నియమించాలి

**-టియూఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు**

**పోతు జ్యోతిరెడ్డి**

**మల్హర్‌రావు, జనవరి 6, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియూఎఫ్) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలో నిర్వహించిన ఉద్యమకారుల సదస్సుకు జ్యోతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అమరుల బలిదానాలతో, ఉద్యమకారుల పోరాటం ద్వారా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా విస్మరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ నేడు ఉద్యమకారులను గుర్తించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 250గజాల ఇంటి స్థలంతోపాటు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, ఫెన్షన్, ఉచిత బస్, ట్రైన్ హెల్త్ గుర్తింపు కార్డులు, ఇచ్చి జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, సీనియర్ ఉద్యమకారులు ముస్కె ఈశ్వరమ్మ, గడ్డం సమ్మక్క, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముదితనపెల్లి ప్రభాకర్, ఉద్యమకారులు చొప్పరి రాజు, అక్కపాక సమ్మయ్య, బూడిద సతీష్, మీనుగు నాగేష్, తోకల గణేష్, షేక్ చాంద్ పాషా, బండారి యశోధ, రౌతు భీమయ్య, ముద్రవేణి కిష్టయ్య, బడితెల వెంకటస్వామి, సభావత్ నాగరాజు, ఆకుల సది, మాచర్ల ఓదేలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసం తపించే నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు

**-రూ.40లక్షలతో మోటో ఒర్రెరోడ్డాం మంజూరు**

**-కృతజ్ఞతలు తెలిపిన ఎంపిపి, రైతులు**

**మల్హర్‌రావు, జనవరి 6, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో మానేరుకు ఆనుకొని ప్రవహిస్తున్న మోట ఒర్రెపై రోడ్డాం నిర్మిస్తామని ప్రజలకు వ్యవసాయ పనులలో కలుగుతున్న ఆసౌకర్యాన్ని తీరుస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలిచిన స్వల్ప కాలంలోనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు అన్నారు. ఈనిర్మాణంతో తాడిచర్లలో 600ఎకరాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, నిత్యం రైతుల కోసం ఆలోచించే నాయకుడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని అన్నారు. మంజూరైన నిధులతో ఏడాదిలోపు పనులు పూర్తి చేపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కేసారం చంద్రయ్య, వార్డు సభ్యులు కుంట సదానందం, బండి స్వామి, నాయకులు బొబ్బిలి రాజు, పేరాల వెంకటేశ్వర రావు, పేరాల మురళీధర్ రావు, పడదల రవీందర్ రావు, పుప్పాల రాజు, పమ్మిడి నిరంజన్, జనగామ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో విడతల వారీగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. గ్రామసభలో ఇవ్వని ప్రజలు ఎవరూ కూడా నైరాశ్యపడొద్దని, వారు నేరుగా మండల కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, వార్డు సభ్యులు కొట్టె శ్రీహరితో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన ప్రజాపాలన ఆన్‌లైన్ ప్రక్రియ

**-పరిశీలించిన ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభమైంది. కాగా శనివారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు. యంపిఓ ఉపేంద్రయ్యలు పరిశీలించారు. ఈసందర్భంగా డాట ఎంట్రీ ఆపరేటర్లకు వారు పలు సూచనలు చేశారు. ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేముందు క్షుణ్ణంగా పరిశీలించాలని, తొందరపాటుతో తప్పులను ఎంట్రీ చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.






## ఘనంగా శ్రీరామపూజిత అక్షింతల శోభయాత్ర



**మహాముత్తారం, జనవరి 6, ప్రభాతవార్త**

అయోధ్యలో భవ్యమైన రామమందిరం ప్రాణప్రతిష్ట సందర్భంగా విశ్వవ్యాప్తంగా జరిగే శ్రీరామ పూజిత అక్షింతల వితరణ మహోత్సవం బోర్లగూడెంలో ఘనంగా జరిగింది. అయోధ్య శ్రీరామ జన్మభూమి నుండి వచ్చిన మహిమాన్వితమైన అక్షింతలకు బోర్లగూడెం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు వెంకటచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళామణులందరు మంగళహారతులు తీసుకొని మేళతాళాలతో పురవీధుల్లో శ్రీరాముని భారీ కటౌట్‌తో ఊరేగింపుగా ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఒల్లాల రమేష్, కమిటీ సభ్యులు, హనుమాన్ మాలాధారణ భక్తులు, సర్పంచ్ గంట వనజ, ఉపసర్పంచ్ ఇనుముల సువర్ణ-మల్లేష్, మాజీ సర్పంచ్, యంపిటిసీలు మాదరి సమ్మయ్య, బైరి కొమురయ్య, అందె సంధ్యారాణి-భాస్కరాచారి, సుదాటి సుగుణాకర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ అజ్మీరా సుజాత, బిజెపి మండల అధ్యక్షుడు పిలుమర్రి సంపత్, బిజేవైఎం నాయకులు ఠాకూర్ హర్ష, సన్నీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామస్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన అయోధ్య రాముడి అక్షింతల వితరణ కార్యక్రమం



**మల్హర్‌రావు, జనవరి 6, ప్రభాతవార్త**

అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకొని ఈనెల 22న ప్రతిష్టాపన జరుపుకోబోతున్న శుభ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని తాడిచర్ల గ్రామంలో విశ్వహిందూ పరిషత్, ఆర్యవైశ్య సంఘం, అయ్యప్ప, హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీరామ అక్షితల వితరణ, ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది. ముందుగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామక్షతలను తీసుకొని ప్రారంభమైన ఊరేగింపు పెద్ద తాడిచర్ల హనుమాన్ దేవాలయం నుండి చిన్న తాడిచర్ల హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. ఈసందర్భంగా అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు ఒల్లాల రమేష్, కుక్కుడపు వెంకటేశ్వర్లు, మల్క మోహన్ రావు, బెజగాం సతీష్, కోటగిరి శివకృష్ణ, సత్యనారాయణ, నాగరాజు, కోట నవీన్, ఎలుగూరి శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.




## హనుమకొండలో ఘనంగా బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

# సోమిడి అంజన్న పుట్టిన రోజు వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:
విద్యావేత్త, సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్న జన్మదినం సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కేక్ కట్, మల్లికాంబ మనోవికాస కేంద్రంలో పండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ కులాల రాష్ట్ర ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్నారయణ, తెలంగాణ రాష్ట్ర ప్రజావేదిక రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రొఫెసర్ తిరునహరి శేషు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అంజన్ రావు బీసీ కులాల యొక్క సమస్యలను పరిష్కరిస్తూ ఆ కులాల యొక్క అభివృద్ధికి తోడ్పడుతూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అనుక్షణం బీసీల గురించి ఆలోచించే మృదుస్వభావి అని





బీసీలకు అధికారం దక్కేవరకు పోరాడే శక్తి భగవంతుడు అంజన్కుమార్కి కల్పించాని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అలాగే ప్రొఫెసర్ డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ బీసీ కులాల ఐక్యవేదిక తరుపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంజన్రావు విద్యవేత్తగా సీనియర్ జర్నలిస్టుగా బీసీ కులాల తరుపున పోరాడే భిన్నమైన ఆలోచన కలిగిన ముందుచూపు కలిగిన వ్యక్తి అని అనునిత్యం బీసీ కులాల అభివృద్ధికి పాల్పడే వ్యక్తి అని ఎన్నో కష్టాలను ఎదురుకొని క్రింది స్థాయి నుండి పైకి ఎదిగిన వ్యక్తి అని ఇక ముందు కూడా బీసీ సంఘాల యొక్క అభివృద్ధికి దోహదపడతారని ఆశిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దిరాజుయాదవ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు సోమ రామ్మూర్తి,, ప్రముఖ న్యాయవాది సాయిని నరేందర్గౌడ్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్, జర్నలిస్టులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. తదనంతరం బాలస ముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో అంజన్రావు రమాదేవి దంపతులు విద్యార్థి విద్యార్థులకు పండ్లను పంచారు. ప్రతి సంవత్సరం జన్మదిన సందర్భంగా చేసే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వారితో పాటు పాత్రికేయులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ పోటీల రెఫరీగా చంటి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:
కామారెడ్డిలో జరిగే జాతీయ కబడ్డీ పోటీలకు సాతూరి చంటి నియమితులయ్యారు. ఈనెల 7న కామారెడ్డిలో ప్రారంభమయ్యే 67వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలకు భీమదేవరపల్లి వాసి అయిన జెడ్పిహెచ్ఎస్ వంగర పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సాతూర్ చంటిని ఎస్జిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి నియమించినట్లు హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మార్పాటి మహేందర్రెడ్డి ప్రకటనలో తెలిపారు. వంగర జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, మండల వ్యాయామ ఉపాధ్యాయులు చంటిని అభినందించారు.



# ఖాళీ స్థలాలలతో తంటాలు

**-చెత్తను డంప్ చేస్తున్న వైనం**
**-పెరుగుతున్న పిచ్చి మొక్కలు**
**-పేరుకుపోతున్న మురుగు**

పరకాల-ప్రభాతవార్త:
పరకాల పట్టణం ఓ వైపు శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. కానీ మరోవైపు కొత్త సమస్యలు పట్టుకొస్తున్నాయి. పట్టణ పరిధిలో భూములు ఖాళీగా ఉన్నాయి. ఆ భూముల్లో చెత్తను డంప్ చేస్తున్నారు. వాటికి తోడుగా ఖాళీ ప్లాట్లలో కూడా చెత్త పేరుకుపోతుంది. ఖాళీ జాగాలో పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. మురుగునీరు చేరుతోంది. డ్రైనేజీ నీరు అక్కడే చేరుతోంది. దీంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. పక్కనే చక్కని ఇళ్లు ఉన్నప్పటికీ ఖాళీగా వదిలేసిన ప్లాట్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త కాలనీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. మున్సిపాలిటీగా మారినప్పటికీ పారిశుద్ధ్య సిబ్బంది, పర్యవేక్షక సిబ్బంది కొరత ఉండటంతో సమస్య వస్తోంది. పరకాలలో దాదాపు 100కు పైగా కాలనీలు ఉన్నాయి. ఇంత పెద్ద పట్టణానికి కావాల్సిన పరిశుద్ధ్య సిబ్బంది లేరని అధికారులు చెప్తున్నారు. అయితే రోడ్లు, మార్కెట్ ప్రాంతాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది కాలనీల్లోని ఖాళీ జాగాల్లో డంప్ను తొలగించలేని పరిస్థితి నెలకొంది. కుంకుమేశ్వరస్వామి ఆలయ భూముల్లో ఎక్కడి నుంచో తెచ్చిన చెత్తను డంప్ చేస్తున్నారు. అన్ని ఖాళీ ప్రాంతాల్లోనూ పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. ఆ ఖాళీ జాగాలో సర్పాలు సంచరిస్తున్నాయి. ఎలుకలు, కప్పలను వెత్తుకుంటూ పాములు వచ్చి చేరుతున్నాయి. పరకాల దామెర చెరువు చుట్టూ ఉన్న సర్పాలు



కాలనీల్లోకి వస్తున్నాయి. ఖాళీ జాగాల్లో చేరకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో ఈ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అయితే కొన్నేళ్ల క్రితం ఏర్పడిన శ్రీనివాస కాలనీ, మమత నగర్, మదారం, రాంనగర్ ప్రాంతాలలో ఆ సమస్యలు ఉన్నాయి. అయితే కొత్త కాలనీల్లో ఖాళీ ప్లాట్ల ఓనర్లు ఎక్కడో ఉంటుండటంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలికి తీవ్రగాయాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:
హన్మకొండ కాకతీయ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామారం పెట్రోల్ బంక్ ఎదుట శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్లే రామారాంలోని స్కిల్‌స్టోక్ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సునయన(27) తన ద్విచక్రవాహనంపై హనుమకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో సునయన లారీ క్రింద పడగా ద్విచక్ర వాహనదారుడు ఎడమవైపు పడిపోయారు. సునయన రెండు కాళ్ళు, పొట్ట కింద భాగం లారీ క్రింద పడి నుజ్జు నుజ్జు అయింది దీంతో సుమారు గంటకు పైగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య, ఎస్ఐ సురేష్, ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. అనంతరం 108 అంబులెన్స్ వాహనంలో ఫస్ట్ రెస్పాండర్ యుగేందర్ ప్రాథమిక చికిత్స చేసిన మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని ఎంజిఎం వైద్యులు తెలిపారు.


## ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్ సస్పెన్షన్

ప్రభాతవార్త- బాలసముద్రం:
వాహనదారుడి నుండి లంచం తీసుకుంటూ పట్టుబడిన హనుమకొండ ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్ను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల క్రిందట ములుగు రోడ్డు వద్ద ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్ ఓ వాహనదారుడి నుండి లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వెంటనే ఆయనను హెడ్‌క్వార్టర్స్‌కు తరలించి, విచారణ చేపట్టారు. ట్రాఫిక్ ఎస్ఐ లంచం తీసుకున్నట్లు నిరూపణ కావడంతో సీపీ అంబర్ కిశోర్‌ఝా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మొదటి నుండి డేవిడ్ పనితీరుపై తీవ్ర విమర్శలు ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి

**-2వ వార్డుకౌన్సిలర్ చిన్న సారయ్య**

పరకాల, జనవరి 6, ప్రభాతవార్త
అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ చిన్న సారయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. వంటింటి గ్యాస్ రూ.500లకే ఇస్తామని చెప్పిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయాలన్నారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రూ.5లక్షలు అందజేయాలని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆసరా పింఛన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్‌కు అర్హులైన కొత్త వారు మాత్రమే చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## రామాలయంలో తులసి అర్చన

కాళేశ్వరం, జనవరి 6, ప్రభాతవార్త
శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన రామాలయంలో ధనుర్మాస సందర్భంగా శనివారం ఆరుట్ల రామాచారి వైకుంఠపాండా ముఖ్య అర్చకులు ఫణీంద్ర శర్మ, వెల్ది శరత్ చంద్రశర్మ తులసి దళాలతో ప్రత్యేక అర్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి, తులసి దళముల దాత చల్ల తిరుపతి, గ్రామస్థులు, భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న చల్లా

పరకాల, జనవరి 6, ప్రభాతవార్త
ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో శ్రీపరమేశ్వర దివ్య శివ లింగ సహిత గణపతి గ్రామదేవత యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డికి వేద పండితులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ నామ స్మరణతో మారుమోగిన నల్లగుంట

## అంగరంగ వైభవంగా అక్షింతల శోభాయాత్ర



**వెంకటాపూర్, జనవరి 6, ప్రభాతవార్త :**
శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంచాలన సమితి నల్లగుంట గ్రామంలో శ్రీరామ స్పర్శ పూజిత అక్షింతల శోభాయాత్ర శనివారం అంగరంగ వైభవంగా భగవద్వజాలతో రామనామ సంకీర్తనతో మారుమోగింది. చిరుతల రామయణ భజన బృందం, కోలాట బృందాల భక్తి పాటలతో గ్రామ ప్రజలు తన్మయత్వంతో మంగళహారతులతో కొబ్బరికాయలు కొట్టి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామస్తులు భక్తి పారవశంతో పురవీధుల్లో ఊరేగింపుగా శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి చేర్చి ఆలయ పూజారి అక్షింతలు కలిగిన కలశాలకు ప్రత్యేక పూజ నిర్వహించి రామ భక్తులు, హనుమాన్ భక్తులు గ్రామంలో ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది. గ్రామం మొత్తం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మందల చిన్న వెంకట రమణారెడ్డి, సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూక్య శంకర్, వైస్ ఎంపీపీ మునిగంటి తిరుపతి రెడ్డి, గురు స్వామి నాగుల రవి, ఆలయ కమిటీ చైర్మన్ మందల మధూకర్ రెడ్డి, పి. సంజీవరెడ్డి, పి. దీపక్, ఎం. ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు జనగాం రవీందర్, సునీత సతీష్, వీడిసి అధ్యక్షులు మోరే లింగ స్వామి, పి. మధుసూదన్ రెడ్డి, కె. రమేష్, కె. కృష్ణ మూర్తి, పోతుగంటి సంజీవరెడ్డి, భూక్య జవహర్ లాల్, బి. రాజు, ఎం. రవి, ఈ. బద్రి, గువ్వ సూరయ్య, గట్టు ప్రశాంత్, జె. రాజమ్మ, ఈ. రాధమ్మ, జి. భారతి, సిహెచ్. లచ్చమ్మ, టి. శ్రీధర్, డి. మదనమ్మ, ఎం. మల్లయ్య, కె. నరసింహ రెడ్డి, బి. సత్యపాల్ రెడ్డి, ఆర్. నర్సయ్య, బి. శంకర్, కె. దేవేందర్ రెడ్డి, జి. మురళి, శ్రీరామ జన్మభూమి సమితి మండల ప్రముఖ్ రామగిరి శ్రీనివాస్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం

### మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**మంగపేట జనవరి6, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని నర్సాయిగూడెంకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. శనివారం నర్సాయిగూడెంకు బస్సు రావడంతో దానికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఆగ్రామస్తులు. అనేక సంవత్సరాలుగా గ్రామస్థుల కళ ఎట్టకేలకు శనివారం నెరవేరింది. గతంలో అనేక సార్లు మాగ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సార్లు అధికారులకు, నాయకులకు తెలిపినా పట్టించు కోలేదని గ్రామస్తుఉల తెలిపారు. ఇటీవలె గ్రామీణాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖామంత్రి సీతక్కను కలిసి గ్రామానికి బస్సు కావాలని గ్రామ సమస్యను చెప్పడంతో వెంటనే స్పందించిన సీతక్క ఆర్టీసీ డిపో మేనేజర్‌ను మారుమూల నర్సాయిగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించడంతో సానుకూలంగా స్పందించిన అధికారులు శనివారం గ్రామానికి బస్సును కెటాయించారు. గ్రామానికి బస్సు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బస్సుకు పూజలు చేసి బస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీపీ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి



**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**
గ్రామపంచాయితీ సిబ్బంది వేతనాలు వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జీపీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయితీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 నెలల నుండి 20 నెలల వరకు వేతనాలు అందక సిబ్బంది అనేక కష్టాలు పడుతున్నారని, జిల్లా కలెక్టర్, డిపిఓ, డిఎల్‌పిఓ తదితర సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వారికి వేతనాలు విడుదల చేయాలని అన్నారు. సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు కొన్నిచోట్ల సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా జాప్యానికి కారణం అవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వనప్రేమి ఉపాధ్యాయుడు

**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**
ములుగు క్యాంపు కార్యాలయంలో శనివారం వనప్రేమి ఉపాధ్యాయుడు పులుసం సాంబయ్య పంచాయితీ రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ను మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం ఆటోబయోగ్రఫీ పుస్తకం(వింగ్స్ ఆఫ్ ఫైర్) ను సీతక్క కు బహుకరించారు. ఏపిజే అబ్దుల్ కలామ్ ఆత్మ కథ పుస్తకం ఇవ్వడం ఆయన మధ్యతరగతి ముస్లీం మతంలో పుట్టి ఒక పేపర్ బాయ్ నుండి విస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మరియు భారత అత్యున్నత పదవి రాష్ట్ర పతి ఎలా అయ్యారో ఉంటుంది అని ప్రతి ఒక్కరూ ఏపిజే అబ్దుల్ కలాం అత్మ కథ ను చదివి ఆదర్శంగా తీసుకోవాలని సీతక్కతో అన్నారు. డాక్టర్ పులుసం సాంబయ్య ను మంత్రి సీతక్క అభినందించారు.



## గూడూరులో అయోధ్యరాముడి అక్షితల పంపిణి



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**
అయోధ్యలోని రామాలయంలో ఈనెల 22న రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట నేపథ్యంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరుకు చేరుకున్న శ్రీరాముడి పూజిత అక్షితలను ఇంటింటికి పంపిణి చేసే కార్యక్రమాన్ని శనివారం గూడూరు పట్టణంలో ప్రారంభించారు. ఈమేరకు పట్టణంలోని నలు మూలల నుండి స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయానికి చేరుకున్న రామభక్తులకు ఆలయంలో భద్రపరచి ఉంచిన అక్షితలను కమిటీ సభ్యులు అందజేసారు. ఆలయంలో మరికొన్ని అక్షితలను తయారు చేసి వాటిలో అయోధ్య నుండి చేరుకున్న అక్షితలు కలిపి భక్తులు వాటిని పట్టణంలోని ఇంటింటికి తిరిగి పంపిణి చేసారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా అక్షితల పంపిణి కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.

## ఆదివాసీల సమస్యలపై మంత్రికి మెమోరాండం



**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**
ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం ద్వారా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయత్ రాజ్‌శాఖ మంత్రి ధనసరి అనుసూయకు ఆదివాసీ సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం మలుగులోని మంత్రి క్యాంపు కార్యాల యంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు తెలిపారు. మానుకోట, ఆదిలాబాద్ ఎంపి స్థానాలను ఆదివాసీలకే కేటాయించాలని, జిఓ నం.3తో పాటు 29 శాఖలకు చెందిన జిఓలను చట్టం చట్టం చేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. పాల్గొనే విధంగా సహకరించాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జెఎసి రాష్ట్ర చైర్మన్ నాగేశ్వర్‌రావు, కన్వీనర్ ఈసం సుధాకర్, తుడుందెబ్బ మానుకోట జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య ఉన్నట్లు నాగేశ్వర్‌రావు తెలిపారు.

## కొత్తగూడకు రాములోరి అక్షితలు



**కొత్తగూడ జనవరి 6 ప్రభాతవార్త**
శ్రీరామ మందిరం అక్షంతల ను పోగుళ్ళ పల్లి గ్రామంలో రామాలయం దేవాల యం నుండి కొత్తగూడ శ్రీరామ భక్తులు అక్షంతలను వాయిద్యాలతో తీసుకొచ్చి ఆంజనేయ గుడి వద్ద పూజలు చేసి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలో ఇంటింటికి, గడపగడప కు తీరుగుతూ శ్రీరామ మందిరం నుండి వచ్చిన అక్షంతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూరి మధు, వజ్జ రవి, బిక్షపతి, గోవర్ధన్, కుసుమ రాజన్‌బాబు, రాజేశ్వరి, నాగబెల్లి శోభన్, సామల రమేష్, మహేంద్ర, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**కేసముద్రంరూరల్, జనవరి6, ప్రభాతవార్త**
మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పిఎస్ఎస్ చైర్మన్ దెబ్బేట సూరయ్య అమ్మమ్మ ఎదురబోయిన లచ్చమ్మ ఇటీవల మరణించగా శనివారం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సహాయంతో 1క్వింటా బియ్యాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యుడు గుగులోతు దస్రునాయక్, సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, చాగంటి యాదగిరి, లక్ష్మణ్, జల్లే యాకాంబ్రం, పుట్ట ప్రభాకర్, చంద్రయ్య, సంజీవరెడ్డి, సత్యం, మల్లేష్, సునిల్, గోవర్ధన్, ఈరునాయక్, రాజేష్, సంపత్, సురేష్, శ్రీనివాస్, రవీందర్, సామి, ప్రభాకర్, సతీష్, వెంకటేశ్వర్లు, వంశీ, రమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినీ కల్యాణి

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో జానపద గీతాలాపన విభాగంలో చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతివ విద్యార్థినీ రమావత్ కల్యాణి ఉత్తమ ప్రతిభ కనపర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ మేరకు శనివారం పాఠశాలలో నిర్వహించిన విజయాకాంక్ష అభినందన సభలో ఆయన పాల్గొని కల్యాణిని అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులున్నారు.

## బాస్కెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన డాన్‌బోస్కో విద్యార్థులు

చండూరు,6జనవరి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని పొందారు. రంగారెడ్డి జిల్లాలో గల వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్లో గతనెల 28న జరిగిన అండర్ 17 బాస్కెట్‌బాల్ పోటీలలో డాన్‌బోస్కో కళాశాల విద్యార్థులు భవాని, పూజ, కళ్యాణి, చందన,శృతిలు పాల్గొని ద్వితీయ బహుమతిని గెలుచు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో గెలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు.కళాశాలలో విద్యార్థులకు అనేక రకాల స్పోర్ట్స్ ,గేమ్స్ కు జాతీయ స్థాయిలో పాల్గొనేలా నిపుణులైన కోచ్‌లు నాని, అన్వేక్‌లతో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

## అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, జనవరి 06, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించిన అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం

నాంపల్లి,6జనవరి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన గ్యారెంటీలలో 5 గ్యారెంటీలను అమలు పరిచే ఉద్దేశంతో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం రోజుతో ముగిసింది. శనివారం నాంపల్లి మండలంలోని మహ్మదా పురం, మేళ్లవాయి,ఫకీర్‌పురం, మల్లపురాజుపల్లి గ్రామాలలో అభయహస్తం ధరఖాస్తులను ప్రజలనుండి స్వీకరించారు. కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని అధికారులు స్వీకరించిన ధరఖాస్తులలోని 5 గ్యారెంటీలకు సంబందించిన హామీలను ప్రజలకు వివరించారు.ఈ కార్య క్రమంలో సర్పంచులు మలిగిరెడ్డి చంద్రారెడ్డి,గుండెబోయిన మైసమ్మ నారా యణ, అందుగుల కవిత యాదయ్య, మునగాల సుధాకర్‌రెడ్డి ,శీలం జగన్మోహన్ రెడ్డి, గెల్వాల్‌రెడ్డి, అన్నెపాక సరిత కిరణ్, ఎంపిడివో శేషు కుమార్, తహసీల్దార్ దేవాసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామచంద్రయ్య, ఏపివో ఇర్మియ, ఏపిఎం సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## శబరిమలై యాత్రకు బయలుదేరిన వెలిమినేడు అయ్యప్ప దీక్షాపరులు

చిట్యాల రూరల్, జనవరి 06,ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు మండల కాలం (41 రోజులు) పూర్తి చేసుకొని ఆదివారం ఇరుముడి కట్టుకొని శరణుఘోషతో శబరిమలై యాత్రకు ప్రయాణమయ్యారు. ఆగ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజా కార్య క్రమాలు నిర్వహించుకొని అయ్యప్ప దీక్షాపరులు గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం అయ్యప్ప సంకీర్తనలు పాడుతూ శబరిమలై అయ్యప్ప దర్శనానికి తరలివెళ్ళారు. ఈ పూజా కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటిపారిజాత నర్సింగ్‌గౌడ్ దంపతులు హాజరై అయ్యప్ప స్వాములకు పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాలాదారుల శబరియాత్ర విజయవంతం కావాలని అయ్యప్పను వేడుకున్నారు. గురుస్వామి రుద్రముఖాచారి, వెల్లి రాఘవరెడ్డి, అరూరి భరత్, ఎల్లంల బసవయ్య, అరూరి శివకుమార్, పిట్టల శ్రీను, ముత్యం చారి, కిషన్, వెంకట్‌రెడ్డి, వేపాల శివ, కన్నెస్వాములు పత్తి శివ, దేవిరెడ్డి,నవీన్, కర్నాటి రుషిధర్, తదితరులు శబరిమలైకి తరలివెళ్ళారు.

## చీకటిగూడెంలో పౌరపఠన మందిరం ప్రారంభం

కేతేపల్లి, జనవరి 06, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం, చీకటిగూడెం గ్రామంలో పౌరపఠన మందిరం (పబ్లిక్ రీడింగ్ రూమ్)ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజా పాలనలో భాగంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, సర్పంచ్ కోట వెంకటేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, నర్మద, కోట మల్లికార్జున్, కోట పూర్ణయ్య, ఎమ్మార్వో, యంపిపి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఐఈవోను సన్మానించిన ఫాదర్ బాలశౌరి రెడ్డి

చండూరు,6జనవరి,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలకు నల్లగొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రునాయక్ విచ్చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దస్రునాయక్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనదని ,విద్యార్థులు ఈ దశను సక్రమంగా వినియోగించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.ఈ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మంచి గ్రౌండ్, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులో ఉండటం విద్యార్థుల అదృష్టమని, వాటిని వినియోగించుకోవాలని, చదువుతోపాటు క్రీడలలో రాణించాలని కోరారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

చండూరు,6జనవరి,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాధరణ పొందిన ఏకైక క్రికెట్ టోర్నమెంట్ కంచర్ల మానస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవ భారత్ యూత్ ఆర్గనైజింగ్‌లో బంగారిగడ్డ ప్రీమియర్ లీగ్‌ను మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న,ఆర్గనైజర్లు అరుణ్‌గౌడ్, నాగార్జున , తరుణ్, రాకేష్, సాయిచరణ్,తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు

దేవరకొండ,6జనవరి,ప్రభాతవార్త:



దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో,గ్రామాలలో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ నల్లగొండ జిల్లా టెరిటరీ మేనేజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యం లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ప్రస్తుత యాసంగిలో వరి, మిర్చి పంటలలో వస్తున్న అగ్గితెగులు, నల్లి నివారణకు సూక్ష్మ పోషకాల నివారణకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలా లు, గ్రామాలలో తిరుగుతూ రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా తమ కంపెనీ నూతన ఉత్పాదనలు సికోస, మెంటార్, కోలార్, అజెట్రిక్స్, బివిస్టిన్, బ్లూ కాపర్ , తల్వార్ జింక్ సూపర్ల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు ఆదర్శ రైతులు,సన్నకారు, చిన్నకారు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తా..

**-రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 6, ప్రభాతవార్త*

రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండలం కనిపర్తి, నాగుర్లపల్లి, గోరికొత్తపల్లి మండలం దామా రంచపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు హాజరై దరఖాస్తులను స్వీక రించారు. కనిపర్తి గ్రామంలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 6గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను అమలుపరిచి కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించి ందన్నారు. పేద ప్రజలకు వైద్యభారం కాకూ డదన్న



ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని ప్రస్తుత ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డి రూ.10లక్షల వరకు పెంచారని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణాన్ని కల్పించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చమని తెలిపారు. భూపాల పల్లి ప్రజలు నమ్మకంతో భారీ మెజార్టీతో గెలి పించారని, మీరిచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయ మని నమ్మకంతో పని చేస్తానని అన్నారు. ప్రజలు ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. రైతులను మోసం చేసే ఎవరికైనా క్షమించేది లేదన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖా స్తులను పరి శీలించి అర్హులను గుర్తించి వెంటనే 6గ్యా రంటీలను అమలు చేస్తామ న్నారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు అంది స్తామ న్నారు. కార్యక్రమంలో రేగొండ ప్రత్యేకాధి కారి సామ్యూల్, తాసీల్దార్లు సత్య నారాయణ స్వామి, రవి కుమార్, ఎంపిడిఓ సురేందర్ గౌడ్, ఎంపిపి పున్నం లక్ష్మీ, సర్పంచ్‌లు బూడిద సుధాకర్, కుంట తిరు పతిరెడ్డి, జూపాక పీలా నీలంబరం, ఎంపిటీసీలు బొట్ల కవిత-సామ్రాట్, సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, పుల్లూరి బాబురావు, పట్టెం శంకర్, నాయకులు యల్లా హంసరెడ్డి, వల్లకొండ శ్రీనివాస్ రెడ్డి, ఒం శంకర్, మోరే రాజిరెడ్డి, గుండె ప్రసాద్, శ్రీపతి మల్లయ్య, తోట ఈదయ్య, సురేందర్ రావు, మునిగల స్వామి, సాదు సుదర్శన్, పిపిసిఎస్ డైరెక్టర్ బొట్ల మధుసూదన్, సూర వేణు, సూర సుధాకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, ముకల భిక్షపతి, నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, కొలెపాక సాంభయ్య, లీగల్‌సెల్ సీనియర్ నాయకులు బొట్ల తామస్, గండి తిరుపతి గౌడ్, రమేష్, రాజు, రవీందర్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠకుల మనసులు గెల్చుకున్న వార్త దినపత్రిక

**-వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త*

పాఠకుల మనసులు గెల్చుకున్న పత్రిక వార్త దినపత్రిక అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త ఆర్.సి ఇంచార్జ్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ వార్త దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కలంకు మించిన ఆయుధం లేదని దాన్ని మంచికి మాత్రమే ఉపయోగించాలన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరు వార్త పత్రిక అని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా ప్రచురిస్తున్న వార్త యాజ మాన్యానికి, జిల్లా వార్త విలేఖరులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ సూరనేని రాము, నాయకులు ముస్తఫా, నీరుటి సురేష్, యాదగిరి, వంకాయల పాటి రామారావు, మధు, వెంకటేశ్వర్లు, బొల్లికొండ మధు, నాజర్, సైదులు, మాలోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనంపై స్పందించిన ఐబి అధికారులు

**సోమి కాలువ పనులు ప్రారంభం**

**ప్రత్యేక శ్రద్ధతో డీఈ పనులు చేపట్టిన వైనం**

**రైతు సమస్యల పరిష్కారానికి డీఈ రవిందర్ రెడ్డి ఏఈలు నారాయణ స్వామి, రాకేష్‌ల కృషి**

**కృతజ్ఞతలు తెలుపుతున్న ఆయకట్టు రైతులు**

*ములుగు, జనవరి 6, ప్రభాతార్త :*

రైతుల సమస్యలపై ములుగు నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే వారి దృష్టికి రాగానే వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నీటిపారుదల శాఖ డీఈ రవీం దర్ రెడ్డి, ఏఈలు నారాయణ స్వామి, రాకేష్‌లు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా తమ పరిధిలోని సమస్యలను తక్షణ పరిష్కారానికి పాటుపడుతున్నారు. గత జూలై మాసం చివర్లో కురిసిన భారీ వర్షాలకు రామప్ప చెరువుల కొత్త కాలువ, సోమి కాలువలకు పలు చోట్ల గండ్లు పడి రైతులకు సాగు నీటి ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలో ఐబి అధికారులు తక్షణమే ఎస్టిమేట్‌లు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించగా నిధులు మంజూరు చేసింది. ఆ వెంటనే టెండర్లు కాల్ ఫర్ చేయగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. మొత్తం నాలుగు పనులకు గాను టెండర్ దక్కించు కున్న కాంట్రాక్టర్ కొత్త కాలువకు పడ్డ రెండు గండ్లను పూడ్చి వేసి, సోమి కాలువ పను లను గిట్టుబాటు కావడం లేదని చేతులెత్తేశాడు. దీనితో రైతులకు రబీ పంటకు సాగునీటి ఇబ్బంది ఏర్పడే పరిస్థితి నెలకొంది. రైతుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రభాతవార్త విలేకరి ఇటీవల జిల్లా టాబ్లాయిడ్‌లో కాలువ గండ్లను పూడ్చరా అనే శీర్షికన కథనం ప్రచు రితమైంది. దీనితో స్పందించిన ఐబి డీఈలు, ఏఈలు పనులను వేరే కాంట్రాక్టర్ ద్వారా ప్రారం భించి పనులు చేపట్టారు. దీనితో సోమి కాలువ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను అర్థం చేసుకొని కాలువ గండ్లు పూడ్చుతున్న సంబంధిత అధికారులకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్**

*ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో నెలకొన్న సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రవితేజ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, కస్తూర్బా గాంధీ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పెరిగిన ధరలకు అను గుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, జైల్లో ఉన్న ఖైదీలకన్న హీనంగా హాస్టల్ విద్యార్థుల పరిస్థితి ఉందని ఆయన ఆవేదన చెందారు. మెనూ ప్రకారం హాస్టళ్లలో విద్యార్థులకు భోజనం అమలు చేయాలని, ప్రతి నెల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, సింహాద్రి, వినేశ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**-రీజినల్ కో-ఆర్డినేటర్ పి.ఆగస్టీన్**

*కాటారం, జనవరి 6, ప్రభాతవార్త*


తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం టిజిసెట్-2024 ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది ఈనెల 20వరకు ఉందని జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త పి.ఆగస్టీన్‌శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన 2023-24విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కింద ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకో వాలని తెలిపారు. సంబంధిత వెబ్‌సైట్ ద్వారా రూ.100చెల్లించి, సమీ పంలో ఉన్న మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన విద్యా ర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిబంధనలకు లోబడి నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి

**-డిఎంహెచ్ఓ డాక్టర్ చల్లా మధుసూదన్**

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ..**

*మల్హర్‌రావు, జనవరి 6, ప్రభాతవార్త*



మండలంలో ప్రభుత్వం నుంచి మంజూరైన మెడికల్ ఆఫీసర్ వసతి గృహం, తాడిచర్ల సబ్ సెంటర్-1, లమ్మారం సబ్ సెంటర్ల పనులు జరుగుతున్న తీరును డిఎంహెచ్ఓ డాక్టర్ చల్లా మధుసూదన్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, వైద్యాధికారి డాక్టర్ రాజు, డాక్టర్ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త*



మహబూ బాబాద్ జిల్లాలో ఆయా శాఖలలో పెండింగ్‌లో ఉన్న పను లను త్వరి తగతిన పూర్తి చేయాలని మహ బూబా బాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో పంచాయ తీరాజ్, ఆర్టీసీ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల వివరాలు తెలుసుకొని జరుగాల్సిన పనుల గురించి చర్చించి ఆలస్యం చేయ కుండా పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఆర్టీసీ బస్సులు ఏ మార్గంలో ప్రయాణిస్తున్నాయి ప్రజలు ఎక్కడైతే బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని ఆ మార్గాలలో బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌లకై ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త*

తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా జిల్లాలో దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మా గారాలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు 2022-23విద్యా సంవత్సరంలో వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా సహాయక కార్మిక కమిషనర్ పి.జగదీష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 10వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా తదితర కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన వారు మార్కుల ఆధారంగా వెయ్యి, రెండు వేల వరకు స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అర్హులైన దరఖాస్తులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**-ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని**

ప్రభాతవార్త- సుబేదారి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన పథకాలను పొంద డానికి ఈ సభలను నిర్వహించడం జరుగు తుందని 63వ డివిజన్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద వారికి సంక్షేమ పథకాలు అందించినప్పుడే ఈ రాష్ట్రము, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా మెరుగైన రాజీవ్ ఆరోగ్యశ్రీపథకాన్ని కూడా అమలు చేస్తామని



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేస్తోందని, ప్రజలకు హామినివ్వడం జరిగింది. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉదన్నారు. అందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. రాష్ట్రంలోని నిజమైన లబ్దిదారులకు దశల వారిగా, నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంట నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కార్పొరేటర్లు, సయ్యద్, విజయశ్రీ రజాలి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్, కాజీపేట తహసీల్దార్ బావ్‌సింగ్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, సుంచు అశోక్, టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, మహ్మద్ అంకూష్, క్రాంతి, భరత్, డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, పాలడుగుల అంజనేయులు, షేక్ అజ్గర్, కొండా శివ, టిపిసిసి ఎస్‌సి



డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ మోసేస్‌పాల్, ఆనంద్, కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా దరఖాస్తులు నమోదు పూర్తి కావాలి

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల నమోదుపై దిశా నిర్దేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా దరఖాస్తుల నమోదు పూర్తి కావాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల నమోదుపై అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



ప్రభుత్వం ఆదేశం మేరకు ఈనెల 17 లోగా ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ఎంట్రీ పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు ఆఫీసర్లు నిబద్ధతో వ్యవహరించాలని, కేవలం వారు రోజుల మాత్రమే గడువు ఉన్నందున ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని, ప్రతి వార్డు నుంచి 4 వేల కంటే మించి దరఖాస్తులు వచ్చేవి అవకాశం లేదని, నమోదు చేసే దరఖాస్తులకు ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక నంబర్ జారీ చేయడం జరుగు తుందని, కావున ఆపరేటర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. రోజువారి నమోదు సమా చారం అందించదజేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లుకు అందజేసే దరఖాస్తుల సమాచారం వార్డు ఆఫీసర్లు నమోదు చేసుకుని అందజే యాలని, సూపర్‌వైజర్లు ఉన్నతాధికారులు సమాచార నమోదును ఎప్పటికపుడు పరిశీలించి డేటా నమోదులో తప్పులు లేకుండా వివరాలు పక్కాగా నమోదు జరిగేలా చూడాలని బల్దియ పరిధికి సబంధించి వరంగల్ జిల్లా నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ వహించాలని నమోదుకు సంబంధించి వాట్స్ ఆప్ గ్రూప్ తయారు చేయాలని ఐటి మేనేజర్‌ను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ హెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో ముదురుతున్న రాజకీయం

**కులం పేరుతో దూషించారనే ఆరోపణలు**

**కార్పొరేటర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు**

**రాజకీయ కక్ష సాధింపన్న కార్పొరేటర్**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతోందా అనే ప్రశ్నకు ఇటీవల జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజా పాలనలో భాగంగా దేశాయిపేటకు విచ్చేసిన మంత్రి కొండా సురేఖ రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బయటకు వెళ్లే క్రమంలో అదే గ్రామానికిచెందిన పలువురు గ్రామస్తులు ఓ మహిళ కలిసి తమకు ఇచ్చిన పట్టా ఇంటి స్థలాలు వేరే వారికి అమ్ము కుంటున్నారనే వివాదంలో కార్పొరేటర్‌ను ప్రశ్నిస్తే ఆ ప్రశ్నించిన మహిళను కులం పేరుతో దూషించారని అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషిపై మంత్రికి ఫిర్యాదు చేశారు. అందుకు మంత్రి కొండా సురేఖ మీ సమస్యను సంబంధిత స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వరంగల్ ఏసీపిని సంప్రదించాల్సిందిగా వారికి సూచించారు. ఈ ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం ఫిర్యాదు చేసే సదరు మహిళతో పాటు పలువురు సాక్ష్యులు వెళ్లి స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేశారు.



**ఆరోపణలపై స్పందించిన కార్పొరేటర్**

ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపేనని ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా క్షేత్రంలో ఉండే తాను ఏ మహిళతోనూ ఎవరితోనూ అసభ్యకరంగా మాట్లాడడం గాని, ఇంటి స్థలాలు అమ్ముకోవడం కాని చేయలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా పని చేశానని వివరణ ఇస్తూనే గతంలో కూడా ఇలాంటి రాజకీయ బెదిరింపులు జరిగాయని, ప్రతిపక్షంగా ఉండడం కూడా ఇష్టం లేకపోతే తన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేయడానికి సిద్దంగా ఉన్నానని ఈ విషయంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని మీడియా సమావేశంలో పోలీసులను కోరారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి పలకాలని మీడియా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ ఏసిపిని కలిసిన నూతన్ ఇన్స్‌పెక్టర్ పవన్

పోచమ్మ మైదాన్, జనవరి 06, ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని ఇంతేజార్ గంజ్ పోలీసు స్టేషన్‌కు నూతన ఇన్స్‌పెక్టర్‌గా లడె పవన్ కుమార్ నియమితులైన సందర్భంగా వరంగల్ ఏసిపి బోనాల్ కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఏసిపి బోనాల కిషన్ ఇన్స్‌పెక్టర్ పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# వరంగల్ వార్త

## కలెక్టర్‌ను కలసిన మాజీ ఎమ్మెల్యే

మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త



మహబూబా బాద్‌జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అద్వైత్ కుమార్ సింగ్‌ను మహబూ బాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోకే అందజేసి శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట మున్సి పల్ వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గద్దెరవి, గోగుల రాజు, అశోక్, ఎలందర్, బాలునాయక్, మహేష్ తదితరులు పాల్గొ న్నారు.

## పజాపాలనలో 2,17,224 ధరఖాస్తులు స్వీకరించాం

మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం గ్యారెంటీల పథకాలకు అర్హులైన వారి నుండి 7వ రోజు శుక్రవారం రాత్రి వరకు 13261 కుటుంబాల నుండి 18,932 ధరఖాస్తులు స్వీకరించగా మొత్తంగా 2,39,424 కుటుంబాల నుండి 2,17,224 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఇతర ధరఖాస్తులు 5689 స్వీకరించగా మొత్తం 49,935 ధరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లాలో 461 గ్రామపంచాయతీ, నాలుగు మున్సిపాలిటిలలో 82వ వార్డులకు గాను 536 సభలు నిర్వహించినట్లు తెలిపారు.

## వీరభద్ర బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్స వాలకు హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను ఆలయ ఈవో కిషన్ రావు ఆహ్వా నించారు. శనివారం సంక్రాంతి పర్వ దినాన జరిగే వీరభద్ర బ్రహ్మోత్స వాలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సి.సిక్త పట్నాయకు హనుమకొండ జిల్లా ప్రజాప్రతి నిధులకు ప్రముఖులకు దాతలకు ఆలయ ఈవో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార భవన్‌కు మంత్రి సీతక్క భూమి పూజ

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా**

**మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలోని బండారు పల్లి రోడ్డులో సమాచార భవనం కోసం కేటాయించిన భూమిలో భవన నిర్మా ణానికి పంచా యత్ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అంకిత్, డీపీఆర్వో రఫిక్, ములుగు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# పేదరిక నిర్మూలనపై అవగాహన సదస్సు

*జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జనగామకోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో శనివారం పేదరిక నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ చాలా అంశాలపై అక్కడ ఉన్న కూలీపని చేసుకునే మహిళలు, పురుషులకు, పిల్లలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలకు తమ పిల్లలను కచ్చితంగా చదివించాలని మహిళలు తమ పిల్లలను తీర్చిదిద్దాలని గొప్పవారిగా చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న వసతులను, అభివృద్ధి పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు లిఖితపూర్వకంగా దరఖాస్తు




ఇస్తే తగిన విధంగా న్యాయం కలిగేటట్లు చూస్తామని తెలిపారు. సదస్సుకు హాజరైన మహిళలు, పురుషులతో బాల్యవివాహాలు చేయమని, పిల్లలను చదివిస్తామని ప్రమాణం చేయించారు. పదవ తరగతి మధ్యలో ఆపేసిన లావణ్యకు ఇంటర్ చదువుకునే అవకాశంతోపాటు చదువుకోవడానికి తగు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పేదరిక నిర్మూలన చేయాలంటే విద్య చాలా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ సిస్టం చీఫ్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోత్స్న, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, మార్కస్ హోప్ డెవలప్‌మెంట్, ఎన్‌జీఓ దీప్తి రమేష్, సిహెచ్.సుందరయ్య, ఎన్.మల్లయ్య, ఎం.చంద్రయ్య, పి.యాదగిరి మొదలగు పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జడ్పీచైర్‌పర్సన్‌గా గిరబోయిన భాగ్యలక్ష్మీ

*జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :*



జనగామ జడ్పీచైర్‌పర్సన్‌గా గిరబోయిన భాగ్యలక్ష్మి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా శనివారం జడ్పీసీఈవో అనిల్‌కుమార్ సహచర జడ్పీటీసీలు, ఎంపీపీలు, డిప్యూటీ సీఈవో తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. జడ్పీచైర్మన్‌గా పనిచేసిన పాగాల సంపత్‌రెడ్డి ఆకస్మిక మృతిపట్ల బచ్చన్నపేటకు చెందిన జడ్పీటీసీ సభ్యురాలు, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్‌గా విధులు నిర్వర్తించిన భాగ్యలక్ష్మికి జడ్పీచైర్‌పర్సన్‌గా విధులు అప్పగించడంతో బాధ్యతలు స్వీకరించారు.

## రైతులు పాడి ఉత్పత్తి పెంపొందించుకోవాలి

*తరిగొప్పుల, జనవరి 6 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని మాన్‌సింగ్ తండా, చింతలతండా, భోజ్యతండా, బొంతగట్టు నాగారం, గుడిబండతండా తదితర తండాలలో మానోస్ యూనిదాస్ లోడి సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశానుసారం పశుగ్రాసానికై గడ్డివిత్తనాలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ డైరెక్టర్ బాలశౌరి హాజరై మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను అలవాటు చేసుకుని పశుగ్రాసం కోసం గడ్డి విత్తనాలను వేసి పాల ఉత్పత్తిని పెంపొందించుకొని లాభాలు గడించాలని, ఈవిషయంపై తెలియని వారికి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, రవీందర్, భిక్షపతి, తిరుమల, రమేష్ రైతులు లచ్చుమ, సక్కు, బాలు, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి అయోధ్య రాముడి అక్షింతల వితరణ

*తరిగొప్పుల, జనవరి 6 ప్రభాతవార్త :*



అయోధ్య భవ్య రామ మందిర ప్రాణప్రతిష్ఠ అక్షింతలు వారం రోజుల క్రితం మండలకేంద్రానికి వచ్చాయి. బంజేరుపల్లి, నర్సాపూర్‌లో సర్పంచ్ బెల్లం రాజు, బొత్తలపర్రెలో సర్పంచ్ భూక్య కమలరవి, సిద్ది విజయరాజు ఆధ్వర్యంలో శనివారం అక్షింతలు వితరణ చేశారు. ఆ అక్షింతలు భక్తులు ఎంతో పుణ్యకార్యంగా భావిస్తారు. తరిగొప్పులలో రామ నామ సంకీర్తనలతో, బ్యాండ్ మేళాలతో భక్తాంజనేయ దేవాలయం, శ్రీకృష్ణ గీతామందిరం, శంభు లింగేశ్వర స్వామి దేవాలయాలలో అక్షింతలు సమర్పించిన అనంతరం భక్తులు వాడవాడనా ప్రతీ ఇంటికి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గోలి సతీష్, తీగల వినేశ్, భాను, శ్రీనాథ్, ఏడెల్లి రాకేష్, జిడిగం భిక్షపతి, ఆవుల శ్రీనివాస్, రామ్ బ్రహ్మాచారి, గాజుల యాదగిరి, నాగబండి శివశంకర్, మాధవరెడ్డి, నడిగోటు సతీష్, జాగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయం మీది కావాలంటే భయం వీడాలి

**-సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ**

*జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :*



విద్యార్థులు పరీక్షల భయం వీడితేనే విజయం సాధిస్తారని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ సాదిక్‌అలీ అన్నారు. జిల్లాకేంద్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు పరీక్షల్లో భయం వీడటం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థిలో అంతర్గత శక్తులు ఉంటాయని వాటికి మేధస్సును ఉపయోగించి సాధన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. జీవితంలో మార్కులకు ప్రాధాన్యత ఇవ్వకుండా విజ్ఞానానికి ఇవ్వాలన్నారు. రాబోయే ఇంటర్ పరీక్షల కోసం ప్రతీ ఒక్కరు వారి వైక్తిక విభేదాలను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌బాబు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కోఆర్డినేటర్ అశోక్, అధ్యాపకులు మధు, సుమన్, సోమేశ్వర్, రేహానాబేగం, పీడీ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రత్యేక సమావేశం

*తరిగొప్పుల, జనవరి 6 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని మరియాపురం గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రత్యేక సమావేశం గ్రామసర్పంచ్ బిరెడ్డి జార్జిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రజాపాలన మండల స్పెషల్ ఆఫీసర్ వై.నర్సయ్య, ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ జార్జిరెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వరుసలో ఉన్న ప్రజలందరికి లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ప్రజాపాలన సంకల్పం శుభ పరిణామమని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మిస్బా ఆలం, విలేజ్ సెక్రటరీ మహేందర్, ఉపసర్పంచ్ చాట్ల జోసెఫ్, మండల కోఆప్షన్ సభ్యులు ఏరువా ఇన్నమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## కేయూలో జరిగిన అవినీతిపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :*



కేయూలో జరుగుతున్న అవినీతి భూకబ్జాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ నాయకులు కోరారు. శనివారం యూనివర్శిటీ న్యూబాయ్స్ హాస్టల్‌లో ఏబీవీపీ కేయూ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు మాట్లాడుతూ కేయూలో అవినీతి రోజురోజుకు పెచ్చుమీరుతుందని, భూకబ్జాలకు ఆలవాలం అయ్యిందన్నారు. నిన్నటికి నిన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏఆర్‌గా పనిచేస్తున్న సందర్భంలో ఫీజుల విషయంలో గోల్‌మాల్ జరిగిందని ఆరోపణలు ఎదుర్కొని విచారణను ఎదుర్కొంటున్న కిష్టయ్యను ఆగమేఘాల మీద యూనివర్శిటీ క్యాంపస్‌లో ఆడిట్ విభాగం, హాస్టల్ ఆఫీసులో బాధ్యతలు అప్పగిస్తే పాల వ్యాపారి వద్ద యాభైవేలు లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు చిక్కాడని, ఇలాంటి అవినీతి జలగను, అంతకుముందే అవినీతి విషయంలో విచారణ ఎదుర్కొంటున్న అధికారికి యూనివర్శిటీ అకౌంట్స్‌కు సంబంధించిన విషయాలలో బాధ్యతను అప్పగించడంలో మర్మమెమిటో అర్థం కావడంలేదన్నారు. యూనివర్శిటీలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో నిమ్మల రాజేష్, చట్ల సతీష్, గట్టు ప్రశాంత్, కుంట హర్షవర్ధన్, నిఖిల్, సాయికుమార్, ప్రణయ్, శ్రావణ్, మల్లేశ్, ప్రశాంత్, జగదీష్; చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీ విద్యార్థికి సెంట్రల్ వర్శిటీలో పీజీ సీటు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :*



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బీఏహెచ్‌ఈపీ చదివిని విద్యార్థి లావణ్య లహరి నాయకుడు విద్యార్థినికి పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీలో ఎమ్మే(చరిత్ర)లో పోస్టుగ్రాడ్యుయేషన్ సీటు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యార్థిని ని అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, అధ్యాపకులు డా.అంజన్‌రావు, డా.శ్రీధర్‌కుమార్, డా.భిక్షపతి, డా.శేషు, డా.రమేష్, డా.రాంబాబు, డా.చారి, డా.సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణ

నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త
మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి సీమాంధ్ర నాయకుల కుట్రలను తిప్పికొట్టుతూ వీరోచితంగా పోరాడిన నెక్కొండ మండల తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులు నేడు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్ర స్వామి, వార్డు సభ్యులు తోట సాంబయ్యలకి ప్రజాపాలన దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు యూత్ జేఏసీ మండల కన్వీనర్ కొణిజేటి భిక్షపతి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లకు ఒర్చుకొని లాఠీలకు తూటాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడుతూ ఉద్యమాన్ని ఉధృతంగా సాగించడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనే మా లక్ష్యంగా ధన, ప్రాణాలను లెక్కచేయకుండా సీమాంధ్ర నాయకుల గుండెల్లో వణుకు పుట్టించి ఆనాటి ప్రభుత్వ యంత్రాంగం మమ్మల్ని పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన వాటికి తట్టుకొని సీమాంధ్ర నాయకుల తొత్తులు ఎన్ని బయభ్రాంతులకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా బంగారు తెలంగాణ సాధించడమే ధ్యేయంగా కష్టనష్టాలకు ఒర్చుకొని ప్రాణాలను సైతం పక్కన పెట్టి మా బలమైన జై తెలంగాణ అనే నినాదంతో పోరాట క్షేత్రంలో మాదైన శైలితో ముందుకు వెళ్లడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ఆవశ్యకత మన నీళ్లు, నిధులు, నియామకాలలో జరుగుతున్న అన్యాయాన్ని చూపించిన వివక్షను చూసి, చసి నిరసిస్తూ మా గుండెలు రగిలిపోయి మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర పోరాటం అనే యుద్ధ రంగంలో అడుగు ముందుకేసి అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఉద్యమ సమయంలో లెక్కలేని వినూతన్నమైన కార్యక్రమాలు, చైతన్య పోరాటాలు చేస్తూ సామాన్యులను సైతం ఉద్యమ బాటపట్టించిన ఉద్యమకారులం. తెలంగాణ రాష్ట్రంలోనే నాతో పాటు పోరాటం చేసిన ఉద్యమకారులకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఎక్కడ లేని విధంగా నెక్కొండ మండలంలో యావత్ తెలంగాణ యువకులను, మహిళలను చైతన్య పరుచుటకై ఉత్ జేఏసీ కమిటీ, మహిళా జేఏసీ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన వాడ వాడన యువకులను, మహిళలను ఉత్తేజ జరుస్తూ తెలంగాణ గొప్ప ఉద్యమంలో పరుగులు పెట్టించి సీమాంధ్ర పార్టీలకు, నాయకులకు వణుకు పుట్టించిన నిజమైన, నిస్వార్థమైన పోరాటం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ నాయకులు పాద అనితరెడ్డి, శాద సరితరెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, మహ్మద్ అబ్దుల్‌పాష, ఈదునూరి రమేష్, మహ్మద్ పాషా, తాటిపెల్లి ప్రదీప్, మహ్మద్ మధార్, మహ్మద్ రహీం, పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## అంగరంగ వైభవంగా కొనసాగుతున్న అక్షితల వితరణ

-ప్రతి గ్రామంలో మార్మోగుతున్న శ్రీరామనామం



నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త
మండలంలోని అన్ని గ్రామాలలో అయోధ్య రామమందిరం విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా రామమందిర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన రాములోరి అక్షింతలను గ్రామాలలో అంగరంగ వైభవంగా ప్రతి ఇంటికి భక్తులు వితరణ చేశారు. మండల కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో అయోధ్య రామమందిర తీర్థట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టడంతో పాటు పాటు అక్షితల వితరణపై పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో శోభాయమానంగా సాంప్రదాయ దుస్తులను ధరించి రామనామ జపంతో అక్షింతల వితరణ చేపట్టాలని ఈ అక్షింతలు ప్రతి ఇంటికి చేరేవిధంగా చూడాలని ఏర్పాటు చేసిన సమాహ సభ్యులకు తెలియజేశారు. అనంతరం దేవాలయంలో రామసంకీర్తనలు, రామభజనలు ఆలపించి, భజన పర్వాన్ని కొనసాగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీర్థట్రస్ట్ సభ్యులు, స్థానిక భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు



చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త
ప్రజలు చేస్తున్న దరఖాస్తు పత్రాలు ఏ ఒక్కటి తప్పిపోకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందే అని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకిషన్ అన్నారు. ప్రజాపాలనలోని ఐదు గ్యారంటీల దరఖాస్తుల డేటా ఎంట్రీ కోసం స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి కళాశాలను ఎంపిక చేశారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు డేటా ఎంట్రీ ఎలా నిర్వహిస్తారో తెలుసుకునేందుకు అధికారులు శనివారం కళాశాల వద్దకు చేరుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల గది వద్ద అధికారుల బృందం స్వయంగా పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్లతో పలు సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా మేరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయా లన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలన్నారు. ఇందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు.

**చెన్నారావుపేటలో ప్రజాపాలన....**

కాగా మండల కేంద్రం చెన్నారావుపేటలో ప్రజాపాలన గ్రామ సర్పంచ్ కుండే మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే ఐదు గ్యారంటీ పథకాల కోసం గ్రామస్తుల నుండి దరఖాస్తులు పెద్ద ఎత్తున వచ్చాయి. ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం అధికారులు వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఉపసర్పంచ్ కంకల మాధవితో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు



నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన పేరాల ఉపేందర్ తండ్రి పేరాల మల్లయ్య శనివారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పరామర్శించారు. ఆయనతో పాటు మండల ప్రెసిడెంట్ బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ రావుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త
పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత చదువుల వైపు విద్యార్థులు ముందడుగు వేయాలని సూరిపల్లి గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్ అన్నారు. శనివారం సూరిపల్లి జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ అధ్య క్షతన జరిగింది. రాభోపే పదవ తరగతి ఫైనల్ పరీక్షల్లో ఏ విధంగా ఎకు వ్ర వ మార్కులు తెచ్చుకోవాలో, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ ముందున్న ఉన్న రోజులు చాలా కీలకమైనవి కాబట్టి తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితిల్లో తమ పిల్లలను టీవీలతో, సెల్‌ఫోన్‌లకు దూరం ఉంచాలని నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం తల్లి దండ్రుల పూర్తి సహకారాన్ని అందించాలని పిల్లలను ఎలాంటి పనులు చెప్పకూడదని ప్రతి రోజు బడికి పంపించాలని కోరారు. ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, జోగయ్య, రమేష్, నరసింహారావు, బాబు, శాంతవతి, వెంకటలక్ష్మి, అన్నపూర్ణ, రాంబాబు, విద్యార్థిని, పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు సేవలు సద్వినియోగ పర్చుకోవాలి



నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త
యూనియన్ బ్యాంకు సేవలను మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని జన్ను శ్యామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం బ్యాంకు కార్యాలయం ఆవరణలో రికరింగ్ డిపాజిట్లు, బ్యాంకులో లభించే బీమా సదుపాయాలకు సంబందించిన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఖాతాదారుల ద్వారా బ్యాంకు సేవలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించడంతో పాటు అవగాహన కల్పించారు. బ్యాంకులో బంగారు ఆభరణాలు తనకా పెట్టినట్లయితే అతి తక్కువ వడ్డీతో రుణం తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫిక్స్‌డు డిపాజిట్లు డిపాజిట్లు, డిపాజిట్లకు సంబంధించిన బాండ్ పేపర్లపై సైతం రుణాలు పొందే అవకాశం బ్యాంకు కల్పించందన్నారు. సకాలంలో బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించి అతి తక్కువ వడ్డీతో రుణాలు పొందే సదుపాయాన్ని సద్వినియోగ పర్చుకోవాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జీ.రంజిత్‌కుమార్, సిబ్బంది, రామకృష్ణ, నవీన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మణ్, రమేష్, స్థానిక బ్యాంకు ఖాతాదారులు ఎర్రల మొగిలి, సుకుమార్, బొజ్జ ధర్మరాజు, సుధాకర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొనసాగిన ప్రజాపాలన కార్యక్రమం

దరఖాస్తుల స్వీకరణలో యువత సేవలు



నల్లబెల్లి, జనవరి 6, ప్రభాతవార్త
మండలంలోని గుండ్లపహాడ్, బుచ్చిరెడ్డిపల్లి, నల్లబెల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ అభయహస్తం ఆరు గ్యారంటీల అమలుకు సంబందించిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం చివరి రోజు అట్టహాసంగా కొనసాగింది. మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ గ్రామస్తుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఒకేసారి నల్లబెల్లి గ్రామస్తులు ప్రజా పాలన కార్యక్రమానికి పోటెత్తడంతో స్థానిక యువత కలుగజేసుకొని గ్రామస్తులకు దరఖాస్తులను నింపడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అంది చారు. అనంతరం అధికారులతో సమానంగా యువత సేవలు అందించడంతో గ్రామ స్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు యువత,పాల్గొన్నారు.

**గుండ్లపహాడ్‌లో....**

గుండ్లపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కద్దూరి కట్టయ్య అధ్యక్షతన శనివారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ రాజేష్ గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ లునావత్ వెంకన్న అధ్యక్షతన అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. మొత్తంగా మండలంలోని దరఖాస్తుల చివరిరోజు సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమం అట్టహాసంగా ముగిసింది. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి సిఎండి బలరాంకు ఘన సన్మానం

భూపాలపల్లి, జనవరి 6, ప్రభాతవార్త

సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం బలరాం నాయక్‌ని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో బలరాంని సింగరేణి భవన్‌లో జాతీయ బొగ్గుగనుల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..డైరెక్టర్ పా, ఫైనాన్స్‌గా అత్యుత్తమ సేవలు కొనసాగించి పదవికి వన్నెతెచ్చిన ఆయన అతి తక్కువ కాలంలోనే కార్మికుల మన్ననలు సైతం పొందిన అధికారిగా బలరాం నాయక్ అందరికీ చిరస్థాయిగా గుర్తుండిపోతారని, కార్మికుల కష్టాలు తెలిసిన బలరాం నాయక్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడడం వలన కార్మికుల కష్టాలతో పాటు సంస్థ స్థితిగతులను అంచనా



వేసుకుంటూ సింగరేణిని అభివృద్ధి పథంలో కొనసాగించుకుంటూ కార్మికులను సంస్థ ప్రయోజనాలకు తీర్చిదిద్దాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పులి రాజిరెడ్డి, మాధవ్ నాయక్, జెబిసిసిఐ సభ్యులు రమాకాంత్, ఎస్‌సిఎంకెఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్, కోర్‌కమిటీ సభ్యులతో పాటు మోగిలి రూపేష్‌లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

మహాముత్తారం, జనవరి 6, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ మండలంలోని ములుగుపల్లి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, రిజిష్టర్‌లో ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. డాటాఎంట్రీ ఎంత వరకు అయ్యిందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే యామన్‌పల్లి, కొర్లకుంట, స్థంభంపల్లి పిపి. పోలారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. శనివారం వరకు 5గ్యారంటీలకు సంబంధించిన 8166దరఖాస్తులు, ఇతర దరఖాస్తులు 1153 మొత్తం 9319దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. వారివెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, సిడిపిఓ ఆర్.రాధిక, సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, సూపర్‌వైజర్‌లు మమత, భాగ్యలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి పాగె లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేసిన కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:

శనివారం జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రొఫార్మాలో తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో మొత్తం 9,72,858 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4,74,520 మంది పురుషులు, 4,98,290 మంది మహిళలు, 48 మంది థర్డ్ జెండర్లు, 53 మంది ఎన్ఆర్ఐలు, 728 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని అన్నారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు

**- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో జరిగిన రాష్ట్రస్థాయి 4వ గిరిజన క్రీడోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మణమ్మ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్లు జ్యోతి, గోపాలరావు, రమేష్, మీనారెడ్డి, కృష్ణ, చందన్, చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపాదేవి, నాగేశ్వరరావు, చందు, వీర నాయక్, శారద పాల్గొన్నారు. అండర్ 17 వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను పీవో ప్రారంభించి విద్యార్థులతో కలిసి ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ గిరిజన విద్యార్థులు సహజంగా దృఢంగా ఉంటారని, ఇలాంటి పిల్లలను క్రీడల్లో తర్ఫీదు ఇచ్చినట్లైతే భవిష్యత్తులో దేశానికి ఎంతో ఉపయోగపడతారని ఆదేశించారు. పిల్లల్లో చదువు సామర్థ్యం రెండు కలిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని, పిల్లలు క్రీడలతో పాటు చదువులో ముందుండాలని కోరారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను భద్రాచలం ఐటీడీఏ గెలుచుకుంది. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను ఉట్నూరు ఐటీడీఏ గెలుచుకుంది.

# వేధిస్తున్న కూలీల కొరత

**-రైతులకు ఖేదం కూలీకి లాభం**

**-రోజుకు రూ.800 సంపాదిస్తున్న పత్తి కూలీలు**

**-పెట్టుబడి కూడా చేతికందని పరిస్థితి**

**-ఆందోళన చెందుతున్న రైతులు**

పరకాల- ప్రభాతవార్త:

ఖరీఫ్ ప్రధాన పంట వరి కోతలతో మండలంలో కూలీల కొరత ఏర్పడుతోంది. చేతికొచ్చిన పంటను ఎలాగోలా ఇంటికి చేర్చాలనే ప్రయత్నం కూలీలకు వరంఆ మారుతోంది. పరిస్థితులను ఆసరా చేసుకొని కూలీల రేట్లను పెంచడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు చేతికి అందని పరిస్థితి నెలకొంది. మండలంలో ప్రధాన పంటలైన వరి, పత్తి, పంటలు కోతకొచ్చాయి. ప్రస్తుతం వరి కోత, పత్తి తీయడం జోరుగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ శాఖ సర్వే



ప్రకారం మండలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు 56 వేల ఎకరాలలో పంట సాగుచేశారు. ఈ రెండు పంటలు ప్రస్తుతం చేతికొచ్చాయి. పత్తి పంటను సకాలంలో తీయకపోయినా, వరి పంటను కోయకపోయినా ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలై తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పండిన పంటను ఎలాగోలా ఇంటికి చేరవేయాలనే రైతుల ఆరాటం కూలీలకు ప్రతికూలంగా మారింది. కూలీలు కిలో పత్తి తీయడానికి రూ. 60 నుంచి 80 కిలోల పత్తి తీయగలుగుతారు. అంటే కూలీలు రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు సంపాదిస్తున్నారు. పొలానికి రవాణా చార్జీలు సైతం రైతు భరించాల్సి వస్తోంది. ఇంటికి చేరిన పత్తిని ఖాళీ చేసి తొక్కడానికి ఒక్కో కూలీకి రూ.3వందలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఎకరా పత్తి తీసయడానికి రూ.15వేలు ఖర్చవుతుందని రైతులు పేర్కొంటున్నారు. పొలంలో గడ్డి ఎక్కువగా ఉన్నా పంట తక్కువగా ఉన్నా రూ.4వేలు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ. 400లు సంపాదించగలుగుతునారు. పంట మార్పిడి యంత్రానికి అదనంగా 60 కిలోల బస్తాకు రూ.40 తీసుకుంటున్నారు. అయితే కూలీ రెండింతలు గిట్టుబాటు కావడంతో వారి కోత కంటే, పత్తి తీయడానికి కూలీలు మొగ్గుచూపుతున్నారు. కూలీలు దొరక్క వరి పంట రైతులు బెంబేలెత్తుతున్నారు.

**బయటి నుంచి కూలీలు....**

మండలంలోని కూలీల కొరత తీవ్రంగా ఉంది. కూలీల డిమాండ్ దృష్ట్యా పక్కనే ఉన్న నడికూడ, శాయంపేటనుంచి రోజుకు సుమారు రెండు నుంచి మూడు వందల మంది కూలీలు మండలానికి వస్తున్నారు. కొందరు రైతులు భూపాలపల్లి జిల్లా రేగొండ, మొగుళ్లపల్లి తదితర ప్రాంతాల నుంచి ముందస్తు డబ్బులు చెల్లించి కూలీలను దిగుమతి చేసుకొంటున్నారు. అయితే కొందరు డబ్బులు తీసుకొని సమయానికి రాకపోవడంతో రైతులు డబ్బులతో పాటు పంటలు నష్టపోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

## పాల్వంచలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై దృష్టి సారించాలి

**- కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో కలిసి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, రెవెన్యూ అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ పరిధిలోని సర్వే నంబర్ 444, 817, 727, 999 తదితర సర్వే నంబర్ల పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో స్థల, గృహ యజమానులు ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. సాంకేతిక ఇబ్బందులను త్వరితగతిన అధిగమించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు.

## ధర్మరాజుకు ఘన నివాళులర్పించిన ప్రముఖులు

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్టు సుగుణారావు తండ్రి ధర్మరాజు ఇటీవల మరణించారు. శనివారం సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన సంస్మరణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సంతాపం తెలిపారు. ప్రముఖ ప్రజాకవి జయరాజు, బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, మెడికేర్ అధినేత డాక్టర్ ఉపేందర్‌రావు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, మేరెడ్డి జనార్ధన్‌రెడ్డి, సినీ గాయకులు మల్లేష్, జేబీ శౌరి, మండె వీరహనమంతరావు, నాగా సీతారాములు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



# చివరి రోజు కొనసాగిన ప్రజాపాలన

మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో చివరి రోజు ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ విజయవంతంగా కొనసాగింది. పట్టణంలోని 24వ వార్డు ఇందిరాకాలనీలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్ ధరఖాస్తును అందజేశారు. చివరి రోజు వార్డులో 843



ధరఖాస్తులు స్వీకరించగా సాధారణ కౌంటర్ నందు 217 ధరకాస్తులు స్వీకరించినట్లు నోడల్ అధికారి కె.సమ్మయ్య శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ మురళి భరత్, మున్సిపల్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు స్నేహబిందు, ఎండి మహమ్మద, రమాదేవి, ఆర్‌పి మంగ, అంగన్వాడి హెల్పర్ గజ్జల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఇంటింటా శ్రీరామ్

మహబూబాబాద్,జనవరి6,ప్రభాతవార్త

ఇంటింటా జైశ్రీరామ్ ఊరువాడా శ్రీరామనామ స్మరణతో మారుమోగుతుందని దళిత హిందు పరిషత్ కార్యనిర్వహక్ జి.చిట్టిబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని హన్మంతునిగడ్డ, గుమ్మనూరు, రామచంద్రాపురంలో డిహెచ్‌పి జాగరణ యాత్రలోభాగంగా ఇంటింటికి తిరిగి జైశ్రీరామ్ పెయింటింగ్ వేయించి జైశ్రీరామ్ నగరసంకీర్తన



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500సంవత్సరాల అయోధ్య శ్రీరామమందిర నిర్మాణ కల త్వరలో నెరవేరబోతున్న వేళ విశ్వమంతా శ్రీరాముడి స్మరణతో హోరెత్తుతోందన్నారు. ఈ నెల 22న అయోధ్యలో ప్రత్యేక పూజల అనంతరం జరిగే దివ్యభవ్యమైన రామమందిర విగ్రహా ప్రతిష్టాపనకు విహెచ్‌పి భజరంగ్ దళ్ దార్మిక సంస్థల నేతృత్వంలో ప్రతి ఇంటికి రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలు హిందువులందరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి సత్సంగ్ అధ్యక్షురాలు లింగంపెల్లి సుగుణ, డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, పుచ్చకాయల రాజమ్మ, సుదర్శన్, భారతమ్మ, సాయిలక్క, ఉదయమ్మ, రామచంద్రు, ఉపేంద్ర, సరిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస సేవలు మరువలేనివి



మరిపెడ,జనవరి6,ప్రభాతవార్త

బాలవికాస స్వచ్ఛందసేవా సంస్థ పేద, అనాధ పిల్లలకు చేస్తున్న సేవలు ఎన్నటికి మరువలేనివని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. శనివారం మున్సిపాలిటికేంద్రంలోని బాలవికాస సంస్థ కార్యాలయంలో కేక్ కట్‌చేసి అనాధ పిల్లలకు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనాధ పిల్లలకు నూతన వస్త్రాలు అందించి కేక్ కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకోని మిగిలిన స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాలవికాస కోఆర్డినేటర్లు సరళ, అమూల్య, సుకన్య, శోభారాణి, శ్రీదేవి, వరలక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామోజీతండాలో బొడ్రాయి ప్రతిష్టాపన



మహబూబాబాద్‌రూరల్,జనవరి6,ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని చిన్నరామోజితండాలో బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామస్థులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామదేవతను వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి యువతి ఆత్మహత్య





మరిపెడ,జనవరి6,ప్రభాతవార్త

ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించాడన్న నేపంతో మనస్థాపం చెంది యువతి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మండలంలోని మూలమర్రితండాలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం మూలమర్రితండాకు చెందిన బానోతు శ్రీను కుమార్తె బానోతు చామంతి(21) వాల్యతండాకు చెందిన తేజావత్ వాసు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. గతంలో వీరి ఇరువురి మధ్య గొడవలు రాగా చామంతి పురుగుల మందు సేవించగా పెద్దమనషుల సమక్షంలో కొంత నష్టపరిహారం చెల్లించారు. ఈ క్రమంలోనే తిరిగి వారిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం జరిగింది. చామంతి వాసును పెళ్లి చేసుకోవాలని నిలదీయగా వాసు పెళ్లికి నిరాకరించడంతో మనస్థాపానికి గురైన చామంతి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ ఎస్సై షేక్ తహెర్‌బాబా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలందరికి న్యాయం : ఎమ్మెల్యే కోరం



ఇల్లందు,రూరల్,జనవరి, ప్రభాతవార్త6:

ప్రజలు నమ్మి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.శనివరాంమండంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యాక్రమంలో అయన పాల్గొన్ని మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఆరు గ్యారంటీల అందేలా అధికారులు కృషి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆరు గ్యారంటీల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయవ న్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారీంటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ప్రజలకు ఉచితంగ దరఖాస్తులు అందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,చాట్ల భాగ్యమ్మ, చుక్కమ్మ,ఎంపీటీసీరాము,తాటి భిక్షం,రంజీత్,ఎంపీడీఓ బాలరాజు,పంచాయతీ కార్యాదర్శి ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన జర్నలిస్టులు

మహబూబాబాద్, జనవరి6,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను జిల్లా జర్నలిస్టులు ఆకుల రమేష్, రామకృష్ణారెడ్డి, సుమన్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో కలసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలసిన వారిలో ఎండి.గౌస్‌పాషా, శ్రీను, మధు, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## గుడుంబాను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు



సీరోలు,జనవరి6,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో గుడుంబా స్థావరాలపై మూడు ఎక్సైజ్ స్టేషన్‌ల పరిధిలో డిటిఎఫ్ సిఐ కృష్ణ, ఎస్సై హరీష్‌ల ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించి గుడుంబా స్థావరాలను ద్వంసం చేశారు. జిల్లాలోని తాళ్లపూసపల్లి, మేగ్యతండా, తీగలవేణి, మరిపెడ, తెల్లబండతండా, సాదుతండాలలో దాడులు నిర్వహించారు. మొత్తంగా 8కేసులు నమోదు చేసి 11మంది గుడుంబా తయారిదారుల నుండి 95లీటర్లసారాయి, 320కేజీల బెల్లం, 50కేజిల పటికను, 7ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నామన్నారు. 400లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఈ దాడుల్లో స్టేషన్ అధికారులు చిరంజీవి, బిక్షపతి, కృష్ణమూర్తి, భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త కోర్టు భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరి చేయిస్తాం

ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త6:

ఇల్లందు కోర్టును జిల్లా జడ్జీ వసంత్ పాటీల్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగ ఇల్లందు కోర్టుకు వచ్చిన అయనకు స్థానిక ఇల్లందు కోర్టుజడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికా రెడ్డి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీసు గౌరవ వదందనం స్వీకరించిన అయన కోర్టులోని రికార్డులను ,ఫైల్స్‌ను తనిఖీ చేసారు.ఈ సందర్భంగ కోర్టుకు అవసరమైన ఫర్నీచర్,నూతన కోర్డు నిర్మాణం ఇతర అవసరాలు,సౌకర్యల గురిచిం ఇల్లందు బార్‌ఆసోసియోషన్ అధ్యక్షుడు సత్యప్రకాష్ జిల్లా జడ్జికి విన్నవించారు. జిల్లా జడ్జీ వసంత్ పాటీల్ మాట్లాడుతూ,నూతన కోర్డు భవనానికి అవసరమైన నిధులను మంజూరి అగువ విధంగ కృషి చేస్తాన్నరు.అ నూతనం సంవత్సరంలో మొదటి సారి ఇల్లందు కోర్టుకు వచ్చిన జిల్లా జడ్జీని ఇల్లందు జడ్జీని పూలమా,పుష్పగూచ్చం,శాలువాలతో సత్కరించారు.



# గోపా సేవలు అభినందనీయం

తొర్రూరు,జనవరి 06,ప్రభాతవార్త

సామాజిక సేవలో గోపా సభ్యుల సేవలు అభినందనీయం అని స్థానిక తొర్రూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగారపు కుమార్ అన్నారు.శనివారం గోపా తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి అనంతరం గోపా జిల్లా అధ్యక్షులుకు కర్ర శ్రీనివాస్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ లతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపా మండలాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య గౌడ్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా గోపా మండల శాఖ క్యాలెండర్ రూపొందించామని సహకారంతో మరిన్ని సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దుర్మతలకు అదే విధంగా నిరుపేదలైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు సహకారం అందించడంలో గోపా



ఆధ్వర్యంలో కార్యక్రమాలు చూపట్టాలని కోరారు.అదేవిధంగా గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడుల అభ్యున్నతికి పాటుపడతామని అన్నారు.అందరిని సమన్వయపరుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు రూపకల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోపా మండల శాఖ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్రాం నరసయ్య గౌడ్,కోశాధికారి పనస ప్రవీణ్ గౌడ్,డివిజన్ కోశాధికారి చిరగాని రమేష్ గౌడ్ గోపా నాయకులు రమేష్ గౌడ్ హేమాద్రి కుమార్ గౌడ్ కుమారస్వామి శ్రీనివాస్ వెంకన్న శ్రీనివాస్, అశోక్,ఉమ్మగాని శ్రీనివాస్, ముత్తిలింగం గౌడ్ వెంకన్న,నరేందర్ గౌడ్, కుమార్ సర్పంచ్ శీలం లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన శ్రీజ

ఇనుగుర్తి, జనవరి 6,ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దర్శనం శ్రీజ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైనట్లు పాఠశాల ఎచ్ఎం వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... ఈ నెల 16,17,18 తేదిల్లో జనగామలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆడనుందన్నారు.ఈ నెల 5న జనగామలో నిర్వహించిన అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలో అత్యంత ప్రతిభ కనపర్చిన క్రమంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రవీందర్, రమేష్, సత్యనారాయణ, కమారస్వామి,విజయ్ కుమార్, సోమయ్య, నరేష్ ,దామోదర్‌లు పాల్గొని శ్రీజను అభినందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర,జనవరి6,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన దూదేకుల ఖాసిం ఇటీవల గుండెపోటుతో మరణించగా స్థానిక సర్పంచ్, మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు చిలసాని మల్లేష్, హ్యూమన్‌రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, ఎర్రగొల్ల రమేష్, పాక అనిల్, దూదేకుల సైదులు తదితరులు ఉన్నారు.

## అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :



కేయూలో జరుగుతున్న అవినీతి లంచాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఇతర విద్యార్థిసంఘం నాయకులు పరిపాలన భవనం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. లంచం తీసుకుంటు పట్టుబడిన ఏఆర్ కిష్టయ్యపై చట్టపరమైన చర్యలతోపాటు ఇకముందు ఇలాంటి సంఘటన జరగకుండా చొరవ చూపాలని వీసీకి విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన విభాగంలో శంకర్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :

కేయూ ప్రభుత్వ పాలన విభాగ పరిశోధకుడు నిమ్మనగోటి శంకర్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ నిమ్మనగోటి శంకర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వెల్ఫేర్ మేజర్స్ అండ్ రిహాబిలిటేషన్ స్కీమ్స్ ఫర్ విజువల్లీ డిజేబుల్డ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ అనే అంశంపై విభాగ రిటైర్డ్ ఆచార్యులు ఆచార్య పి.నరసింహారావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ శంకర్ ప్రస్తుతం కేయూలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. డాక్టర్ శంకర్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్సీ ఓటుహక్కుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

### తహసీల్దార్ వీరభద్రప్రసాద్

పినపాక, జనవరి 06, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఓటుహక్కు కోసం మండలంలో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన వారు 2023 నవంబం ఒకటి నాటికి వారు డిగ్రీ అయిన వారు, డిగ్రీ ఒరిజినల్ , ఓటర్ ఐడి, పాస్‌ఫోటో, ఆధార్ కార్డు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత సంవత్సరంలాగా డిగ్రీ అయి పోయి మూడు సంవత్సరాలు లేదా ఐదు సంవత్సరాలు అనేనిబంధన ఎత్తి వేయడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఎమ్మెల్సీ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేదరిక నిర్మూలన - సామాజిక బాధ్యతపై అవగాహన

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:



ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగా, పేదరికానికి దూరంగా జీవించగలుగుతారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు., శనివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగంను తగ్గించవచ్చని అన్నారు. ఆర్థిక ఆదాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగంను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివద్ధికి కృషి చేయడం కోసం ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్ నిరంజన్‌రావు, కళాశాల చైర్మన్ డాక్టర్ భరత్‌కృష్ణ, కాలేజీ డైరెక్టర్ అవని, కరస్పాండెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికురాలిని ఆదుకోవాలి

కొత్తగూడెం, జనవరి 6 - ప్రభాతవార్త:

రామవరంలోని హైస్కూల్‌లో వంట చేస్తూ ప్రమాదానికి గురైన కార్మికురాలు శంకరమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. రామవరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండూరి ప్రభావతి, శిరీష ఉన్నారు.

## మండల వ్యాప్తంగా 15912 ధరఖాస్తుల స్వీకరణ : ఎంపిడిఓ శేషాద్రి

నెల్లికుదురు,జనవరి 6, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి జనవరి 06వరకు మండలంలోని వివిద గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 15912 ధరఖాస్తుల స్వీకరించినట్లు ఎంపిడిఓ శేషాద్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... మండలంలోని 31గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో మొత్తం 15457 కుటుంబాలకు గాను 15912 వివిద ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు చేసుకున్న ధరఖాస్తు స్వీకరించినట్లు తెలిపారు.ఇవియే కాకుండా అవే కుటుంబాల నుండి 4210 ఇతరత్రా సాధరణ ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.

## తెలుగు విభాగంలో రజనికుమార్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :



కేయూ తెలుగు విభాగ పరిశోధకుడు బి.రజని కుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డికి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బి.రజనికుమార్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పాట అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య బన్న ఐలయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. బైరాన్‌పల్లి గ్రామం హసనపర్తి మండలం హన్మకొండ జిల్లాకు చెందిన డాక్టర్ బి.రజనికుమార్‌ను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ప్రజాపాలనతో ప్రజల వద్దకు ప్రభుత్వం

### - కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ, జనవరి 6 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రజలను ఇచ్చిన హామీల అమలుకుగాను ప్రజాపాలనతో ప్రభుత్వంను, అధికారులను ప్రజల వద్దకు తీసుకొచ్చారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రజాపాలన సభల చివరి రోజున, పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని, పాయకారి యానంబైలు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని ధరఖాస్తులు స్వీకరించారు. సీడీపీవో కనకదుర్గ, ఏవో శంభోశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పట్టించుకోరా..!?

### ఇబ్బంది పడుతున్న వాహనదారులు

**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

ఆర్అండ్‌బి రహదారుల నిర్వహణ విషయంలో రాజ్యమేలుతున్న నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధ్వంసమైన బిటి రోడ్లపై కనీసం ప్యాచ్ వర్క్‌లు చేసే దిశగా కూడా అధికారులు ధృష్టి సారించని తీరు విమర్శలకు దారి తీస్తున్నది. గూడూరు నుండి అటు నెక్కొండ, ఇటు కేసముద్రం పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారులు పలు చోట్ల ధ్వంసమై గుంతలమయం కాగా వాటిని పట్టించుకునే వారు లేక వాహనదారులు గుంతల రోడ్లపైనే ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్రవాహనదారులకు ప్రమాదకరంగా ఉన్న గంతల కారణంగా ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంది. మీడియా మొత్తుకుంటున్నా, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నా ఆర్అండ్‌బి అధికారుల పట్టింపు లేని ధోరణిలో మాత్రం మార్పు రావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లు పలు చోట్ల ధ్వంసమై నెలలు, యేళ్లు గడుస్తున్నా అవి మరమ్మతులకు నోచుకోవడం లేదు. బిటి రోడ్ల నిర్వహణకు సంబంధించి గతంలో గుంతలు పడిన చోట ప్యాచ్ వర్క్సు చేసి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేసేవారు. కాని ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఈ తంతుకు అధికారులు బ్రేక్ పెట్టిన పరిస్థితి కనిపిస్తున్నది. గూడూరు-కేసముద్రం మార్గంలోని బొల్లెపెల్లి సమీపంలోని గిరిజన సహకార సంస్థ పెట్రోల్‌బంక్ వద్ద ప్రధాన రహదారిపై గోతులు పడి చాలా రోజులు కావస్తున్నా అక్కడి పరిస్థితిని పట్టించుకున్నవారు లేరని ఈ మార్గంలో ఉన్న మండలంలోని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.



ద్విచక్రవాహనదారులు, ఆటోలు, కార్లలో వెళ్లేవారు ఇక్కడ రోడ్డుపై ఉన్న గుంతలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మార్గంలో బిటిరోడ్డు రెన్యువల్ వర్క్ చేసి యేడాది కాకముందే ఇక్కడ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఎంతోమంది ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మార్గంలో వెళుతున్నప్పటికీ గంతలు పడ్డ చోట మరమ్మతుల పనులకు మోక్షం లేకుండా పోయింది. ఇప్పటికైనా జిసిసి పెట్రోల్‌బంక్ వద్ద గోతులు పడ్డ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వాహనదారుల అసౌకర్యాన్ని తొలిగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నోటి ఆరోగ్యంపై ధృష్టి సారించాలి




**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు నోటి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని దంతవైద్య నిపుణులు డాక్టర్ మట్ట భరత్‌రెడ్డి కోరారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులంలో శనివారం దంత సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత ఆరోగ్యంపై పలు సూచనలు చేసారు. దంతాలను రక్షించుకోవడంలో బ్రషింగ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపిన వైద్యుడు భరత్‌రెడ్డి బ్రషింగ్ చేసుకునే విధానాలను విద్యార్థులకు వివరించారు. దంత సంరక్షణపై నిర్లక్ష్యంతో శాశ్వత దంతాలను పోగొట్టుకుంటే కృత్రిమ దంతాలపైనే ఆధారపడాల్సి వస్తుందని, విద్యార్థులు ఆటల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఫ్లోరోసిస్ దంతాలను పసుపు రంగు పోగొట్టుకోవడానికి ఎక్కువగా తోమే ప్రయత్నం చేయవద్దన్నారు. పాలదంతాలు జాగ్రత్తగా ఉంచుకుంటేనే శాశ్వత దంతాలు వరసగా వస్తాయన్నారు. పాలదంతాలు ముందుగానే ఊడిపోతే శాశ్వత దంతాలు వచ్చే స్థానాల్లో స్పేస్ మెయింటైనర్ పెట్టడం జరుగుతుందని లేకుంటా శాశ్వత దంతాలు రాకుండా పోతాయని తెలిపారు. రెగ్యులర్‌గా దంత పరీక్షలు చేయించుకుంటూ ఉంటే దంత వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని, పోషక పదార్థాలు తీసుకొని పరిశుభ్ర విధానాలు పాటిస్తే రోగాలకు దరి చేరవని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పేస్టులు, స్కేల్స్, బుక్స్‌పై వేసుకునే స్టిక్కర్స్ వైద్యులు భరత్‌రెడ్డి ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునిత, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న పోలీసులు..



**కాటారం, జనవరి 6, ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం కాటారం పోలీస్ స్టేషన్ ఆవరణలో గల మొక్కల చుట్టురా ఉన్న చెత్తచెదారాన్ని, పిచ్చి మొక్కలను కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో తొలగింపజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మ్యాక అభినవ్ మాట్లాడుతూ..స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా తమ పరిసరాల చుట్టు ఉపయోగంలో లేని వాటిని కలసికట్టుగా తొలగింపజేసుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా కార్యాలయాలే కాకుండా ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండి ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంపొందుతామని అన్నారు. ఈకార్యక్రమంలో పి. ఎస్సై ప్రసాద్, సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## ఇంటింటికి శ్రీరాముడి అక్షింతల పంపిణి



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ఇంటింటికి శ్రీరాముడి అక్షింతలను పంపిణి చేశారు. ఈ నెల 22న విగ్రహాల ప్రతిష్టాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అయోధ్యలోని శ్రీరామమందిరం ట్రస్టు నుండి ప్రజలకు రాముడి అక్షింతలను అందిస్తున్నారు. ఈ మేరకు ఖాదర్‌పేట, గ్రామానికి చేరుకోగా డప్పువాయిద్యాలు, బ్యాండు మేళాలతో స్వాగతించి హనుమాన్ గ్రామ కమిటీ సభ్యులంతా వాటిని గుడి వద్దకు చేర్చారు. ప్రత్యేక పూజల అనంతరం వాటిని గడప, గడపకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కూస సుదర్శన్‌పటేల్, దామెరుప్పుల శేఖర్, కూస రవికుమార్, ఎనుగాల మల్లయ్య, నల్ల అశోక్, పెంతల బుచ్చిరెడ్డి, కూస రాజు, కొనుకటి నవీన్, సింగిరెడ్డి రవి, చెవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.




## విద్యాబోధనలో తగిన మెళుకువలు పాటించాలి




**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

విద్యాబోధనలో ఉపాధ్యాయులు తగిన మెళుకువలు పాటించాలని ప్యానల్‌టీం ప్రత్యేకాధికారి డిసిఎస్ శర్మ సూచించారు. గూడూరులోని గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను ప్యానల్‌టీం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ప్యానల్ బృందం పరిశీలించింది. తరగతి గదుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, మెనూ నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయబృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశ్రమోన్నతపాఠశాల అభివృద్ధికి చేపట్టాల్సిన అవసరమైన చర్యలపై సమీక్షించారు. అందుబాటులోకి తేవాల్సిన సౌకర్యాల గురించి చర్చించారు. ఉపాధ్యాయులు తాము పొందిన శిక్షణ, ప్రభుత్వం నిర్ధేశించిన సూత్రాల ఆధారంగా విద్యార్థులకు విద్యాభోధన చేసి వారి సామర్థ్యాలను మరింత పెంపొందిపజేసి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఈసం సురేందర్, విషయ నిపుణులు రవి, హీరాసింగ్, అనురాధ, రమణ, హరినాథం, పాపయ్య, హెచ్‌డబ్ల్యుఓ సురేందర్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించాలి




**గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త**

సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ఉన్న నిత్యావసర వస్తువుల అధిక ధరలను కేంద్ర ప్రభుత్వ వెంటనే నియంత్రించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జిల్లా ఇంచార్జి గోనె కుమారస్వామి డిమాండ్ చేసారు. గూడూరులో శనివారం నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందేవిధంగా బడ్జెట్‌లో వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. గత పాలకుల మాదిరిగా తమ విధానాన్ని కొనసాగిస్తే ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల హక్కుల కొరకు పోరాటాలు చేస్తామన్నారు. గూడూరు, కేసముద్రం మండల కేంద్రాల్లో డిగ్రీ కళాశాలలు, అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, నూకల ఉపేందర్, మారం నరసింహారెడ్డి, బందెల వీరస్వామి, జాటోతు బిచ్చా, కటకం బుచ్చిరామయ్య పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతర తరహాలో సౌకర్యాలు కల్పిస్తాం..

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**-పూరేడు గుట్ట జాతర స్థలాన్ని పరిశీలన**
**-సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం**

*చిట్యాల, జనవరి 6, ప్రభాతవార్త*

మండలంలోని వెంచరామి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో నిర్వహించే మినీ మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరలో భక్తులకు లెఅంటి అసౌ కర్యాలు కల్గకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాలు అన్నారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే, కలెక్టర్ జాతర స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పూరేడుగుట్ట ఆజతర స్థలం అవటీ ప్రాంతంలో ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఫిబ్రవరి 16నుండి 24వరకు ఐదు రోజుల పాటు జరిగే పూరేడుగుట్ట సమ్మక్క సారాలమ్మ జాతరలో తాగునీటి కోసం మిషన్ భగీరథ పైప్‌లైన్ అనుసంధానం చేస్తూ స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా సౌకర్యం కోసం మొరం పనులు చేపట్టాలని తెలిపారు. మహిళలు స్నానాల అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



జాతరలో కావలసిన మౌళిక సౌకర్యాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. జాతర నిర్వహణ కమిటీని త్వరలో ఏర్పాటు చేసి సంబంధిత శాఖ మంత్రితో సమా వేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి రెండెళ్లకోసారి జరిగే మినీ మేడారం జాతరకు కరీంనగర్, భూపా లపల్లి, చుట్టుపక్కల జిల్లా సరిహద్దుల్లో ఉన్న సుమారు లక్షమంది భక్తులు జాతరకు వచ్చి మొక్కులు సమర్పించుకుంటారని స్థానిక ప్రజలు తెలిపారు. వారివెంట టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, తాసీల్దార్ సుమన్, ఎంపిడిఓ రామయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అనిల్ కుమార్, పిఆర్ ఏఈ రవి కుమార్, స్థానిక సర్పంచ్ కచ్చు మల్లేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి- సత్య నారాయణ, కాంగ్రెస్ పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా, మండల నాయకుఉల ఒరం సమ్మయ్య, ముకిరాల మధు వంశీ కృష్ణ, దొడ్డి కిష్టయ్య, రమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# దేవతలకు మొక్కులు సమర్పించిన ప్రముఖులు

**-దేవత గద్దెల మొదటి భాగం సాంప్రదాయంగా కట్టండి**
**-వీఐపీ అధికారులకు, మంత్రి సీతక్కకు పూజార్లు సన్మానం**
**-గద్దెల చుట్టూ ఈ సారి జాతరకు ఆధునికంగా పనులు చేపట్టండి**

*మేడారం, ప్రభాతవార్త ::*

జాతర సమీపిస్తుండడంతో అధికారులతో పాటు ప్రముఖులు పొరుగు దేశాల నుండి, పొరుగు రాష్ట్రాల నుండి మేడారాన్ని సందర్శించి మొక్కులు సమర్పిస్తున్నారు. అదే క్రమంలో ములు గు జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ అంబరేష్, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, ఓఎస్డీ రమేష్‌కుమార్, ఏఎస్పీ సంకీర్త్, ఎండో మెంట్ డిప్యూటీ కమీషనర్ రామ్మో హన్‌రావు దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లా డుతూ .. వచ్చే జాతరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మంత్రి సీతక్క పలు విష యా లను పోలీసు శాఖ దృష్టికి తెచ్చారని ఈ క్రమంలో ఆధునిక హంగులతో ఏర్పాట్లను చేస్తు న్నట్లు ఎస్పీ తెలిపారు. ములుగు ఉన్నతా ధికారులు, ఏటూరు నాగారం డివిజన్ ఉన్నతా ధికారులు, పోలీసు శాఖ మండలాల సిబ్బందితో సమీక్షా సమా వేశాలు నిర్వహించి కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో ఏటూరు నాగారం ఉన్నతా ధికారులు, ములుగు



జిల్లా అధికారులు, పస్ర సీఐ శంకర్, తహిల్దార్ తోట రవీందర్, ఎంపటీడీవో ప్రసాద్, ఎండోమెంట్ ఈవో రాజేందర్, ఎండో మెంట్ సిబ్బంది క్రాంతి కుమార్, రాజేశ్వ రరావు, వీరన్న, ములుగు, పస్ర, తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట, వాజేడు, వెంకటా పురం ఎస్సైలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**4 నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం**
**అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి**
**ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలి**
**సమాజాభివృద్ధి లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**
**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.సీతక్క**



*వెంకటాపూర్, జనవరి 6, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్ లు హాజరైన మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీతక్క మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని ఆమె అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ఇంతటితో ముగిసిపోలేదని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నెలకు రూ. 2500 లు మహి ళలకు సహాయం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించాలని, నిబద్ధతతో పనిచేసి పాఠ శాలలను బలోపేతం చేయాలని ఆమె కోరారు. మంచి సమాజం, దేశం నిర్మాణం కావా లంటే అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల గత కొంత కాలంగా ప్రజలతో వచ్చిన విముఖత తొలగించే దిశగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యా ర్థులకు కావా ల్సిన వసతులు కల్పించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొంది స్తున్నట్లు ఆమె వివ రించారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రజలకు పథకాలను అంది ంచేందుకు ప్రభుత్వ యంత్రాంగమే గ్రామాల్లో ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరి స్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా లోకల్ బాడీస్ పి. శ్రీజ, ఆర్డీవో కె. సత్యపాల్ రెడ్డి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, హెచ్.ఎం రాధిక, తహసీల్దార్ శివకుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి ప్రణాళికలు రచించండి

మొదటి పేజీ తరువాయి



నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులు ఆదేశించారు. శనివారం పట్టణంలో వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య, మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషాతో పాటు జిల్లాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధికి ఇప్పటి వరకు స్మార్ట్ సిటీ, సీఎం హామీ నిధులు, జనరల్ ఫండ్ కింద చేపట్టిన అభివృద్ధి పనులు ఏయే దశల్లో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నగరాన్ని చక్కని ఫేస్ లిఫ్ట్ ఇవ్వడానికి కుడా ద్వారా చేపట్టాల్సిన పనులను, వరంగల్ బస్‌స్టేషన్ నిర్మాణం, కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి ఆలయ మాడ వీధులు, ఇన్నర్ రింగ్‌రోడ్డు పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, డీఆర్డీవో సంపత్‌రావు, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## పోటెత్తిన దరఖాస్తులు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాపాల గ్రామ, వార్డు సభలకు దరఖాస్తుదారుల పోటెత్తారు. చివరి రోజు శనివారం కావడంతో ఎక్కడ చూసిని కిక్కిరిసిన జనంతో కనిపించింది. ఆరు గ్యారంటీ పథకాల కోసం అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాగా, మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు నగరాజు, దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులు పలు గ్రామ సభలను ఆకస్మికంగా తనిఖీ చేసి దరఖాస్తులను పరిశీలించారు. గత నెల 28న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో శనివారంతో ముగిసింది.వరంగల్, హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 2,86,82 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. దరఖాస్తులను ప్రత్యేక సాఫ్టవేర్‌లోకి అప్‌లోడ్ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. ఈ పక్రియ ఈనెల 17 వరకు పూర్తి చేయాలని ఆదేశాలు చేసింది,

## దరఖాస్తుల డాటాఎంట్రీని పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

జనగామ జిల్లాకేంద్రంలో ప్రజాపాలన ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల డేటాను శ్రీస్తుజ్యోతి కళాశాలలో కంప్యూటరీకరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జనగామ రూరల్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు పన్నెండు మండలాలు, ఒక మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న డేటాను ప్రజాపాలన ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేయుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ శివలింగయ్య తెలిపారు.

